తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రష్ఠం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
17 మార్చి 2025
సంపుటి : 261
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## చంద్రయాన్-5కి కేంద్రం గ్రీన్‌సిగ్నల్

❑ఇస్రో చీఫ్ నారాయణన్ వెల్లడి

**చెన్నై మార్చి 16 తరంగాలు**
చంద్రయాన్-5 మిషన్‌కు కేంద్రం ఇటీవల ఆమోదం తెలిపిందని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ ఆదివారం వెల్లడించారు. చంద్రుడిపై అధ్యయనానికి చంద్రయాన్ 3లో 25 కిలోల రోవర్‌ను పంపించగా, చంద్రయాన్-5లో 250 కిలోల రోవర్‌ను పంపించనున్నట్టు ఆయన తెలిపారు. చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా 2023 ఆగస్టు 23న చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా దిగిన విషయం తెలిసిందే. మూడు రోజుల కిందటే చంద్రయాన్ -5కి కేంద్రం నుంచి ఆమోదం లభించిందని,

-మిగతా 3 లో



## కొత్త వ్యోమగాములకు సునీత, విల్మోర్ స్వాగతం

❑ క్రూ-10 మిషన్‌తో ఐఎస్ఎస్ అనుసంధానం విజయవంతం

**వాషింగ్టన్ మార్చి 16 తరంగాలు**
సునీతా విలియమ్స్, మరో వ్యోమగామి బచ్ విల్మోర్ స్థానంలో వెళ్లిన నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. అక్కడ సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌తో ఆన్ మెక్‌క్లెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్‌లు కలిశారు. సునీత, విల్మోర్‌లు వారందరికీ స్వాగతం పలికారు. దీనికి సంబంధించిన వీడియోను నాసా విడుదల చేసింది. సునీత, బుచ్ విల్మోర్‌ను తిరిగి తీసుకురావడానికి నాసా- స్పేస్‌ఎక్స్‌లు ప్రయోగించిన క్రూ-10 మిషన్ ఆదివారం ఉదయం ఐఎస్-ఎస్‌తో విజయవంతంగా

-మిగతా 3 లో

# కేసీఆర్ చిట్టా విప్పుతా

- హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం



అసెంబ్లీలో ఇప్పటిదాకా చెప్పింది సగమే
ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా..!
ఓరుగల్లు కీలకపాత్ర
దివాళా రాష్ట్రంగా తమకు అప్పగించారు
స్టేషన్ ఘన్‌పూర్ బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**వరంగల్ మార్చి 16 తరంగాలు**
అసెంబ్లీలో కేసీఆర్ చేసిన పాపల చిట్టా చెప్పా. అది కేవలం ఇంటర్వెల్ మాత్రమే. అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోపు మొత్తం చిట్టా విప్పి, ప్రజల ముందు పెడతానని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రంగా తెలంగాణను కేసీఆర్‌కు అప్పగిస్తే దాన్ని దివాళా రాష్ట్రంగా తమకు అప్పగించారని తెలిపారు. పదేండ్లలో

-మిగతా 3 లో




## అబద్ధాలకు వేదికగా అసెంబ్లీ

❑ రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం

**మార్చి 16 తరంగాలు-హైదరాబాద్**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభను అబద్ధాలకు వేదికగా మార్చుకున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ జాతిపితగా కేసీఆర్ పేరు తెచ్చుకుంటే, రేవంత్‌రెడ్డి బూతుపితగా పేరు తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆయనకు బూతులు మాట్లాడందే బువ్వ లోపటికి పోదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

-మిగతా 3 లో



## భానుడి భగ భగ

❑ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు
❑ వచ్చే రెండ్రోజులు 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

**హైదరాబాద్**
రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే సూచనలున్నాయనీ, ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముం దనీ హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న ప్రకటించారు. అటు పిమ్మట

-మిగతా 3 లో



## యెమన్‌పై అమెరికా వైమానిక దాడులు

హైతీలే లక్ష్యంగా విరుచుకుపడుతున్న దళాలు

31 మంది మృతి : 100 మందికి పైగా గాయాలు
మా నౌకలు, ఆస్తుల రక్షణకే
ట్రంప్ ఇరాన్‌కూ హెచ్చరికలు
ప్రతీకార దాడులు తప్పవన్న రెబల్స్

**సన్నా (ఎమన్):మార్చి 16 తరంగాలు**
అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో ఆ దేశ సైనిక దళాలు యెమన్‌పై పెద్ద ఎత్తున వైమానిక దాడులు జరిపాయి. హైతీ రెబల్స్ అధీనంలో ఉన్న ప్రాంతాలే లక్ష్యంగా జరిగిన ఈ దాడుల్లో కనీసం 31 మంది చనిపోయారు. మరోవైపు ఇరాన్ మద్దతు ఇస్తున్న హైతీ రెబల్స్‌కు ట్రంప్ తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. కీలకమైన ఎర్ర సముద్ర కారిడార్‌లో ప్రయాణిస్తున్న నౌకలపై దాడులు ఆపేవరకూ హైతీలపై ప్రాణాంతక ఆయుధాలతో

-మిగతా 3 లో

## సెల్ ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరిపై కేసు పెట్టే దమ్ముందా...?



-అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న పోలీసులు
-ఆమానుషంగా దాడులు చేసిన పోలీసులపై ప్రతీకారం తప్పక ఉంటుంది
-కాంగ్రెస్ పార్టీ పైరవికార్లకు పోలీస్ స్టేషన్లో ప్రత్యేక కుర్చీలు
-ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట మార్చి 16 తరంగాలు**
అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతూ వారి మెప్పు కోసం పోలీస్ అధికారులు ముందస్తు ప్రణాళికతోనే గిర్నిబావిలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలపై జరిగిన లాఠీచార్జి ఘటన సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్న వారిపై కేసులు పెడతామని పోలీసులు బెదిరిస్తున్నారని అలాగైతే నర్సంపేట నియోజకవర్గం లో సెల్ ఫోన్ వాడుతున్న ప్రతీ ఒక్కరిపై కేసులు నమోదు చేసే దమ్ముందా అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పోలీసులను ప్రశ్నించారు. కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా శనివారం పోలీసుల లాఠీచార్జిలో గాయపడిన బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు ఆదివారం పరామర్శించారు. దుగ్గొండి మండలం గిర్నిబావిలో పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతర సందర్భంగా ఆనవాయితీగా మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా జరగవలసిన జాతర రాజకీయ బల ప్రదర్శనకు వేదికగా మార్చడం బాధాకరమన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో సంబంధం లేని సామాన్య ప్రజలు భక్తులను కూడా మధ్యాహ్నం రెండు గంటల వరకు కాంగ్రెస్ ప్రభ బండ్లు తప్ప ఒక్క బండి కూడా నర్సంపేట నియోజకవర్గం నుంచి కొమ్మాల జాతర లోపలికి పోలీసులు పంపలేదని అన్నారు. శనివారం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులపై జరిగిన

-మిగతా 2 లో



## పాక్ సైనిక కాన్వాయ్‌పై దాడి

- సుమారు 90 మంది సైనికులు మరణించారని బీఎల్ఏ ప్రకటన
- ఐదుగురు చనిపోయినట్టు స్థానిక మీడియా వెల్లడి

**కరాచీమార్చి 16 తరంగాలు**
ఇటీవలి రైలు హైజాక్ ఘటన మరువక ముందే పాకిస్థాన్‌లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) మరో దాడికి పాల్పడింది. మిలిటరీ కాన్వాయ్‌పై తాము జరిపిన దాడిలో 90 మంది సైనికులు మరణించారని బీఎల్ఏ ప్రకటించింది. అయితే ఈ దాడిలో

-మిగతా 3 లో

## నేడు జస్టిస్ జారుమాల్య బాగ్చీ ప్రమాణస్వీకారం

**కోల్‌కతా హైకోర్టు జడ్జి నుంచి సుప్రీంకోర్టు జడ్జిగా..**



**న్యూఢిల్లీ మార్చి 16 తరంగాలు**
కోల్‌కతా హైకోర్టు జడ్జి జస్టిస్ జారుమాల్య బాగ్చీ సుప్రీంకోర్టు జడ్జీగా బాధ్యతలు చేపట్టనున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా, ఇతర జడ్జీల సమక్షంలో సోమవారం ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. బాగ్చీ బాధ్యతల స్వీకరణతో.. సుప్రీంకోర్టులో జడ్జీల సంఖ్య 33కి చేరుకోనుంది. రాజ్యాంగం నిర్దేశించిన పరిమితి ప్రకారం సుప్రీంకోర్టులో గరిష్టంగా 34 మంది జడ్జీలు ఉండవచ్చు. 1966 అక్టోబర్ మూడున జన్మించిన బాగ్చీ సుప్రీంకోర్టులో ఆరేండ్లపాటు జడ్జిగా కొనసాగనున్నారు. ఈ కాలంలోనే పదోన్నతి పొంది సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తిగానూ సేవలందించే అవకాశముంది. జస్టిస్ కేవీ విశ్వనాథన్ 2031 మే 25వ తేదీన రిటైర్ అయ్యాక జస్టిస్ బాగ్చీ సీజేఐగా సేవలందించే వీలుంది. 2011 జూన్ 27న బాగ్చీ కోల్‌కత్తా హైకోర్టు జడ్జిగా నియమితులయ్యారు. తర్వాత 2021 జనవరి నాలుగోతేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీఅయ్యారు. అదే ఏడాది నవంబర్ 8న తిరిగి కోల్‌కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి అదే హైకోర్టులో సేవలందిస్తున్నారు. కోల్‌కతా హైకోర్టులో మొత్తంగా 13 ఏండ్లపాటు పలు రకాల కేసులకు సంబంధించిన కీలక తీర్పులు వెలువర్చారు.


## 59 మంది సజీవ దహనం

**-150 మందికిపైగా గాయాలు**
**-ఉత్తర మాసిడోనియాలోని నైట్‌క్లబ్‌లో అగ్నిప్రమాదం**



**స్కోప్జె మార్చి 16 తరంగాలు**
ఉత్తర మాసిడోనియాలోని కొకని పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఓ నైట్‌క్లబ్‌లో స్థానిక పాప్ బృందం కచేరీ నిర్వహిస్తుండగా బాణసంచా కారణంగా భవనంపై కప్పుకు మంటలు వ్యాపించాయి. దీంతో కార్యక్రమంలో గందరగోళం నెలకొంది. అగ్ని ప్రమాదం వల్ల భవనం పైకప్పు పాక్షికంగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 59 మంది దుర్మరణం చెందగా, 150 మందికి పైగా గాయపడ్డారు. వారిని వివిధ దవాఖానలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటన జరిగిన భవనం గతంలో కార్పెట్ గోదాముగా ఉండేదని స్థానిక మీడియా పేర్కొంది. నైట్‌క్లబ్‌కు లైసెన్స్ ఉందా? భద్రతా ప్రమాణాలను పాటించారా? అన్న విషయాలపై దర్యాప్తు చేస్తామని హోం శాఖ మంత్రి తొష్కోవ్‌స్కీ తెలిపారు.

## కులం గురించి మాట్లాడితే సహించను: గడ్కరీ



**నాగ్‌పూర్ మార్చి 16 తరంగాలు**
కుల రాజకీయాలను తాను బలంగా వ్యతిరేకిస్తానని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టంచేశారు. ఓ వ్యక్తి విలువను అతడి అర్హతలు నిర్ణయిస్తాయి కాని, అతడి కులం, మతం, భాష, లింగం నిర్ధారించవని చెప్పారు. శనివారం నాగ్‌పూర్‌లో జరిగిన సెంట్రల్ ఇండియా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ స్నాతకోత్సవంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తనకు ఓట్లు కురిపించినా, కుల రాజకీయాలు చేయనని చెప్పారు. ఈ సందర్భంగా 2024లో జరిగిన ఓ సభను గుర్తు చేసుకొంటూ కులం గురించి మాట్లాడే వారిని తరిమి కొడతానని ఆనాడు తాను అన్నానన్నారు. తాను రాజకీయాల్లో ఉన్నానని, తనను కుల నేతలు కలుస్తుంటారని చెప్పారు. 'కానీ, నేను నా దారిలోనే నడుస్తా. నాకు ఓట్లు పడచ్చు. పడకపోవచ్చు' అని పేర్కొన్నారు.

# ఆరేండ్లయినా భర్తీ లేదు..

**-లడఖ్‌లో ఖాళీగా 1,275 గెజిటెడ్ పోస్టులు**

**లడఖ్ మార్చి 16 తరంగాలు**
కేంద్ర ప్రభుత్వ శాఖల్లోనూ..కేంద్ర పాలిత ప్రాంతాల్లోనూ ఉద్యోగాలు భర్తీకి నోచుకోవటంలేదు. ఆరేండ్లయినా.. 1,275 గెజిటెడ్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చినప్పటి నుంచి ఈ పోస్టులను భర్తీ చేయలేదని కేంద్రం పార్లమెంటరీ ప్యానెల్‌కు తెలిపింది. వివిధ విభాగాల్లో మొత్తం 3,596 నాన్-గెజిటెడ్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయని కేంద్ర హౌం మంత్రిత్వ శాఖ మార్చి 10న సమర్పించిన నివేదికలో డిపార్ట్‌మెంట్-సంబంధిత పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌం వ్యవహారాలకు తెలిపింది. 3,172 పోస్టులకు నియామకాలు స్టాఫ్ సెలక్షన్ కమిషన్, అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ సబార్డినేట్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్, లే%ఎ%, కార్గిల్, లడఖ్ పోలీస్ బోర్డు, ఇతర విభాగాల ద్వారా జరిగాయని పేర్కొంది. ఆగస్టు 5, 2019న బీజేపీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 370 ప్రకారం జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హౌదాను రద్దు చేసి, రాష్ట్రాన్ని జమ్మూ కాశ్మీర్ , లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.



దీనితో పాటు.. లడఖ్‌లో శాసనసభ లేకపోవడం వల్ల, లడఖ్ నివాసితులలో వారి భూమి, ప్రకతి, వనరులు , జీవనోపాధి గురించి అభద్రతాభావం పెరిగింది . ఈ ప్రాంతం యొక్క సాంస్కతిక గుర్తింపు, పెళుసైన పర్యావరణ వ్యవస్థ ప్రమాదంలో పడుతుందనే భయాలు రేకెత్తించాయి. కేంద్రపాలిత ప్రాంతంలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కొరతపై అనేక నిరసనలు జరిగాయి .లడఖ్‌కు రాష్ట్ర హౌదా, దానిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ కింద చేర్చడం, స్థానికులకు ఉద్యోగ రిజర్వేషన్లు, ఈ ప్రాంతానికి రెండు లోక్‌సభ, ఒక రాజ్యసభ స్థానాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్‌లో వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 (షెడ్యూల్డ్ ప్రాంతాలు , గిరిజన ప్రాంతాల పరిపాలన) కింద ఆరవ షెడ్యూల్ భూమికి కొన్ని రక్షణలను , నియమించబడిన గిరిజన ప్రాంతాలలో పౌరులకు నామమాత్రపు స్వయంప్రతిపత్తిని హామీ ఇస్తుంది. లడఖ్‌లో, జనాభాలో 97 శాతం కంటే ఎక్కువ మంది షెడ్యూల్డ్ తెగలకు చెందినవారు ఉన్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం కేంద్ర భూభాగాన్ని రక్షించాలనే డిమాండ్లపై డిసెంబర్‌లో లడఖ్ ప్రతినిధులతో చర్చలు తిరిగి ప్రారంభిస్తామని కేంద్ర హౌం మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చిన తర్వాత సోనమ్ తన నిరాహార దీక్షను విరమించారు .
"లడఖ్ సబార్డినేట్ సర్వీస్ స్టాఫ్ సెలక్షన్ బోర్డ్" పేరుతో స్టాఫ్ సెలక్షన్ బోర్డును ఏర్పాటు చేసినట్టు మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ ప్యానెల్‌కు తెలిపింది.
2025-26 ఆర్థిక సంవత్సరానికి లడఖ్‌కు నిధుల కేటాయింపులు 2024-25లో రూ.5,958 కోట్ల నుంచి రూ.4,692.15 కోట్లకు తగ్గించినట్టు ప్యానెల్ గుర్తించింది. 'బడ్జెట్ కేటాయింపులను తగ్గించడం వల్ల కేంద్రపాలిత ప్రాంతంలో జరుగుతున్న పనులు , పథకాలకు ఆటంకం కలుగుతుందని కమిటీ భావిస్తోంది" అని ఆ ప్యానెల్ పేర్కొంది. "లడఖ్ కేంద్రపాలిత ప్రాంతం తరువాతి దశలో అదనపు నిధులను కోరితే, ఆర్థిక మంత్రిత్వ శాఖతో అదనపు నిధుల అవసరాన్ని సవరించిన అంచనా దశలో ఎంహెచ్ఏ కొనసాగించాల్సి ఉంటుందని కమిటీ సిఫారసు చేస్తోంది." అని ప్యానెల్ నివేదించింది.

# సెల్ ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరిపై కేసు పెట్టే దమ్ముందా...?

(మొదటి తరువాయి)



లాఠీచార్జ్ ఘటన మీద పోలీస్ అధికారులను విచారణ చేపట్టాలని పెద్ది డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజకీయాలను గూండా రాజకీయాలు పోలీసులను అడ్డం పెట్టుకుని తెరలేపారని దశాబ్దాల నుండి నర్సంపేట ప్రాంతంలో ఘర్షణలు లేకుండా సంతోషంగా సుభిక్షంగా ఉందని మళ్లీ పాత రోజుల ఘర్షణలు గొడవలు పునరావృతం చేసే విధంగా కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు వారికి రెండు పంటలు పండాలని సంక్షేమ పథకాలు అందాలని అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు. కొమ్మాల జాతర చరిత్రలో ఏ రోజు కూడా ఒక రోజు దాటిన తర్వాత బండ్లు తిరగడం జరగలేదని ఈ సంవత్సరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే జరిగిందని పనికి పోలీసులకు సిగ్గుచేటు అన్నారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే మరియు పోలీసులు భక్తులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చిన్న పిల్లలు మహిళలు తీవ్రంగా ఎండలు ఉన్నాయి వారికి ఇబ్బంది కలిగించద్దు అనే కనీసం సోయి లేకుండా ప్రవర్తించడం దురదృష్టకరమన్నారు. భారీ కేడ్లు పెట్టి రోడ్లను క్లోజ్ చేసి సామాన్యులు పోవద్దు సామాన్యమైన భక్తులను కూడా భారీకేడ్లు పెట్టి ఎందుకు బ్రేక్ చేశారో పోలీసులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ నాయకత్వాన్ని టార్గెట్ చేసి లాఠీచార్జ్ చేశారని ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఆత్మరక్షణలో మా కార్యకర్తలను కాపాడుకోవడమే మా ప్రథమ కర్తవ్యం అని పెద్ది అన్నారు. పోలీసులే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి 15 రోజుల క్రితమే విధివిధానాలు ఖరారు చేసి ఇప్పుడు దానిని తుంగలో తొక్కి నిబంధనలకు విరుద్ధంగా లాటిఛార్జ్ చేయడం దుర్మార్గం అన్నారు. మేము అధికారంలో ఉన్నప్పుడు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బండి ప్రారంభించాను ఒక్క పోలీస్ కానిస్టేబుల్ తో కూడా అక్కడ పని లేకుండా మేము ప్రజలకు ఇబ్బంది లేకుండా వన్ సైడ్ బండ్లు పెట్టి టైం ప్రకారంగా పంపించామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక శనివారం ఉదయం 9 గంటల నుంచి పది గంటల వరకు ఏకే 47 చేతిలో పిస్టల్ పట్టుకొని పోలీసులు ప్రజలను బెదిరించారని లా అండ్ ఆర్డర్ మీ చేతిలో లేదనే విషయం మీకు ముందే తెలుసా మీరు ఎందుకు ఏకే 47 ఎత్తుకొని 9 గంటలనుండి 10 గంటలకు ఒక ఏసీపి స్థాయి అధికారులు రోడ్డు మీద ఎందుకు షో చేశారని పెద్ది ప్రశ్నించారు. పథకం ప్రకారమే ఎన్నడూ లేని విధంగా కొమ్మాల జాతర సందర్భంగా నర్సంపేట బి ఆర్ ఎస్ నాయకత్వాన్ని టార్గెట్ చేసి వాటర్ గ్యాలన్లు భాష్పవాయువు తుపాకులు అన్ని సిద్ధం చేసుకుని ఎలాంటి గొడవ సంఘటన జరగక ముందుకే ఇవన్నీ ఎందుకు సిద్ధం చేసుకున్నారని పోలీసులను ప్రశ్నించారు. ఇదంతా కాంగ్రెస్ నాయకులు పోలీసులు పథకం ప్రకారమే ప్లాన్ చేసుకున్నారని పెద్ది విమర్శించారు. పోలీసులు చెప్పిన విధివిధానాల ప్రకారమే ఉదయం 11 గంటలకు బిఆర్ఎస్ ప్రభ బండ్లను లోపలికి అనుమతించాలని ఉన్నా కూడా మధ్యాహ్నం రెండు గంటల వరకు భారీ కేడ్లు పెట్టి ఎందుకు గొడవ జరిగే విధంగా చేశారో పోలీసులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను హ్యాండిల్ చేయలేని దమ్ము లేని వాళ్ళు డబ్బులు పెట్టి ఎందుకు పోస్టింగ్ వేయించుకున్నారో సమాధానం చెప్పాలన్నారు. అధికార పార్టీ నాయకుల చెప్పులు మోస్తున్న పోలీసులు సామాన్య ప్రజలకు ఏ విధంగా రక్షణ కల్పిస్తారని పెద్ది ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులు కలిసి సామాన్య ప్రజలను ఇబ్బందులు పెట్టిన నేను వచ్చాక భక్తులకు కలగకూడదు అని నాయకులకు కార్యకర్తలకు సాధ్య చెప్పి వేడుకున్నానని తర్వాతనే సమస్య పరిష్కారం అయిందని అన్నారు. కొత్తగా వచ్చిన పోలీస్ కమిషనర్ పై గౌరవం తప్పకుండా జరిగిన కొమ్మాల జాతర ఘటనపై ప్రత్యేక అధికారిని నియమించి విచారణ చేపడతారని ఆశించినట్లు తెలిపారు. తప్పు చేసిన వారిపై కచ్చితంగా చర్యలు ఉండాలని లేనిపక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున నిరసనలు ఉంటాయని పెద్ది హెచ్చరించారు. శనివారం పోలీసులు చేసిన లాఠీచార్జి త్రిషాలను సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై పోలీసులు కేసులు పెడుతున్నారని అలాగైతే నర్సంపేటలో సెల్ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరిపై కేసు పెట్టాలని అన్నారు. రౌడీలతో కబ్జాకోర్లతో అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ జనాల మీద దాడులు చేస్తూ ఆకారణంగా కొడతామంటే చూస్తూ ఊరుకోమని కచ్చితంగా ప్రతీకారం ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి క్లస్టర్ బాధ్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ నాయకులు మరియు పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త వ్యోమగాములకు సునీత, విల్మోర్ స్వాగతం

(మొదటి తరువాయి)

అనుసంధానమైంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉండిపోయిన భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్‌ని తిరిగి భూమిపైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతోన్న విషయం తెలిసిందే. సునీతతో పాటు మరో వ్యోమగామి బచ్ విల్‌మోర్ త్వరలోనే తిరిగి భూమ్మీద అడుగుపెట్టనున్నారు. వీరిని తీసుకొచ్చేందుకు నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. నాసా–స్పేస్‌ఎక్స్ చేపట్టిన 'క్రూ–10' మిషన్‌లో భాగంగా భారత కాలమానం ప్రకారం శనివారం తెల్లవారు జామున 4.33 గంటలకు కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి ఎగిరింది. రాకెట్‌కు అమర్చిన అంతరిక్ష నౌక ఐఎస్ఎస్ లోని ఎయిర్‌లాక్‌కు అనుసంధానం చేస్తారు. ఒకసారి ఎయిర్‌లాక్‌లో డాక్ అయితే లోపల ఉన్న వాతావరణం బయటకు రాదు. దీని తర్వాత అన్ని భద్రతా తనిఖీలను పూర్తి చేసిన తర్వాత, వ్యోమగాముల కోసం అంతరిక్ష నౌక తలుపులు తెరుచుకుంటాయి.

ఈ సమయంలో వ్యోమగాములు తమ స్పేస్ సూటల్‌ను ధరించి అంతరిక్ష నౌక లోపలికి వెళ్తారు. డాక్ చేసిన అంతరిక్ష నౌకను ఐఎస్ఎస్ నుంచి వేరు చేసి, థ్రస్టర్‌లు (చిన్న జెట్ ఇంజన్లు) ఉపయోగించి నియంత్రించి, దాని నిర్దేశిత గమ్యంలోకి ప్రవేశపెడతారు. ఇలా వ్యోమగాములు భూమిపై నుంచి అంతరిక్షంలోకి వెళ్లిన అంతరిక్ష నౌకలోకి ప్రవేశిస్తారు. ఇక్కడి నుంచి వ్యోమగాములు తిరిగి భూమిపైకి చేరుకునే ప్రక్రియ మొదలవుతుంది.



అంతరిక్ష నౌక భూమికి తిరిగి రావడానికి సుదీర్ఘ ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుంది. ఇందుకోసం అంతరిక్ష నౌకను సరైన పథంలోకి తీసుకువచ్చి నెమ్మదిగా భూమి వాతావరణంలోకి తీసుకువస్తారు. వాతావరణంలోకి ప్రవేశించేటప్పుడు ఉత్పన్నమయ్యే వేడి, మంటల నుంచి అంతరిక్ష నౌకను, ప్రయాణీకులను రక్షించడానికి అంతరిక్ష నౌక ముందు భాగంలో అధిక నాణ్యత గల ఉష్ణ కవచాలను అమర్చుతారు. ఇవి అగ్నిమాపక యంత్రాలతో పాటు లోపల ఉన్న పరికరాలను, ప్రయాణీకులను చల్లగా ఉంచుతాయి, తీవ్రమైన వేడి నుంచి వారిని రక్షిస్తాయి. అంతరిక్ష నౌక సరైన ఎత్తు, వేగాన్ని చేరుకున్నప్పుడు, అంతరిక్ష నౌకకు అటాచ్ చేసిన పారాచూట్ తెరుచుకుంటుంది. ఈ పారాచూట్లు అంతరిక్ష నౌకను సేఫ్ ల్యాండింగ్‌కు సహాయపడుతాయి. ప్రయాణీకులను తిరిగి తీసుకువచ్చే అంతరిక్ష నౌకలు ఎక్కువ శాతం నీటిలో ల్యాండ్ అవుతాయి. ఇందుకోసం మహా సముద్రాలను ఎంచుకుంటారు. సముద్రంలో ల్యాండ్ కాగానే రికవరీ బందం వారి వద్దకు వస్తుంది. రికవరీ బందం వారిని వైద్య కేంద్రానికి తీసుకెళుతుంది, అక్కడ వారి ఆరోగ్య పరిస్థితులను చెక్ చేస్తారు. అనంతరం వారిని విడిగా ఉన్న ప్రత్యేక గదిలో ఉంచుతారు. కొన్ని వారాల తర్వాత వారిని భూమి గురుత్వాకర్షణ శక్తికి తిరిగి అలవాటు చేసి, ఆ తర్వాత బయటకు పంపిస్తారు.

# కేసీఆర్ చిట్టా విప్పుతా

(మొదటి తరువాయి)

ఆయన చేసిన అప్పు రూ. 8 లక్షల 29 వేల కోట్లు కాగా, తాము అధికారంలోకి వచ్చాక అసలు, మిత్తి కలిపి రూ. 1 లక్ష 53 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ఆ డబ్బులే ఉండుంటే ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వొచ్చనీ, మరో 70 లక్షల మందికి రైతు రుణమాఫీ చేయొచ్చని అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో రూ.800 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారంనాడాయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా శివునిపల్లిలో జరిగిన 'ప్రజాపాలన–ప్రగతి బాట' బహిరంగసభలో మాట్లాడారు. అధికారం ఉంటే తప్ప కేసీఆర్ ప్రజల్లోకి రాలేరా%ౌ%అని ప్రశ్నించారు. ఆయన బయటకు రాకుండా కొడుకు, అల్లుడిని ఊరి మీదకు వదులుతున్నాడని విమర్శించారు. జనంలోకి రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హౌదా, జీతభత్యాలు ఎందుకని అడిగారు. క్యాప్సికం పండిస్తే కోట్లు వస్తాయన్న కేసీఆర్.. ఆ టెక్నిక్ ఏమిటో ప్రజలకు చెప్పాలని వ్యంగ్యంగా అన్నారు. వ్యవసాయంలో ఆయన లక్ష కోట్ల సంపాదన నైపుణ్యం ఏంటో వివరించాలని కోరారు. వెయ్యి మంది యువకుల్ని ఆయన ఫామ్ హౌస్‌కు పంపిస్తామనీ, ఆ టెక్నిక్‌లు ఏంటో వారికి నేర్పించాలన్నారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత అని హరీశ్‌రావు అనడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఎవరికి జాతిపిత అని ప్రశ్నించారు. మందు వాసన లేనిదే కేసీఆర్ నిద్ర లేవరని అన్నారు. తెలంగాణకు జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్ వంటి వారు అవుతారే తప్ప, రూ. లక్ష కోట్లు దోచుకున్నోడు.. తాగుబోతోడు.. తెలంగాణ ప్రజల రక్తం తాగినోడు ఏనాటికీ జాతిపిత కాబోడని తీవ్రంగా ధ్వజమెత్తారు. పదేండ్లు అధికారంలో ఉండికూడా ప్రొఫెసర్ జయశంకర్ సొంత గ్రామాన్ని రెవెన్యూ గ్రామం చేయలేకపోయారనీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే రెవెన్యూ గ్రామంగా చేశామని తెలిపారు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ నెలకు రూ.3.92 లక్షల చొప్పున ఇప్పటివరకు రూ.58లక్షల ప్రభుత్వ ధనాన్ని జీతభత్యాలుగా తీసుకున్నారనీ, అసెంబ్లీకి మాత్రం రావట్లేదని ఎద్దేవా చేశారు. జీతం తీసుకొని పని చేయకపోతే ప్రశ్నించకుండా ఎలా ఉంటామన్నారు.

**ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా..!**

కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాజెక్టు కట్టిందంటూ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేసిన విమర్శలకు సీఎం కౌంటర్ ఇచ్చారు. ప్రాజెక్టుల గురించి చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులు ఎవరి హయాంలో కట్టారో తెల్వదా.. వాటిపై చర్చకు సిద్ధమా అంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు. క్టేసీఆర్ హయాంలో కాంట్రాక్టర్లకు రూ.40వేల కోట్ల బిల్లులు చెల్లించకుండా, పెండింగ్ పెట్టి పోయారనిచెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని హామీల అమలును వాయిదా వేయబోమని స్పష్టం చేశారు.

ఎయిర్‌పోర్ట్‌కు క్లియరెన్స్ ఎందుకు తీసుకురాలేదు ? : మంత్రి పొంగులేటి

రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు పదేండ్ల పాలనలో క్లియరెన్స్ ఎందుకు తీసుకురాలేకపోయారో సమాధానం చెప్పాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం మాట్లాడితే వినే ఓపిక కూడా ఆ పార్టీ ఎమ్మెల్యేలకు లేదన్నారు. దళిత స్పీకర్ పట్ల అమర్యాదగా మాట్లాడారన్నారు. కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ కేంద్రంతో కుమ్మక్కై ఆంధ్రాకు మేలు చేసిందని ఆరోపించారు. వరంగల్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలని మంత్రి కొండా సురేఖ.. సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. మన ముఖ్యమంత్రి రేవంతన్న చెప్పిందే చేస్తారని, చేసిందే చెబుతారని మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఈ సభలో సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, యశస్వినీరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, మురళీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఓరుగల్లు కీలకపాత్ర**

తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, యూనివర్సిటీ విద్యార్థులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి తెలిపారు. వరంగల్‌ను హైదరాబాద్‌తో సమానంగా అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.

# సీఎం రేవంత్‌కు నీటి సమస్య పట్టదా?

-దోచుకోవడం.. దాచుకోవడమే రేవంత్‌రెడ్డి పనా?

-ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఫైర్

-నీటి సమస్యపై ఎక్స్‌లో పోస్ట్

హైదరాబాద్ మార్చి 16 తరంగాలు

రాష్ట్రంలో నీటి కష్టాలను పట్టించుకోకుండా సీఎం రేవంత్‌రెడ్డి దోచుకోవడం, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని కేఏ పాల్ విమర్శించారు. ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన ఒక వీడియో పోస్టు చేశారు. 'పదేండ్లు సీఎంగా ఉంటానని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్తున్నాడు. నేను నివాసముండే అమీర్‌పేట్ అపార్ట్‌మెంట్‌లో శనివారం కనీసం మంచినీళ్లు రాలేదు. ట్యాంకర్లతో నీటిని తెప్పించుకుంటున్నాం.కోటి 20 లక్షల జనాభా ఉన్న హైదరాబాద్‌లోనే ఈ పరిస్థితి ఉంటే, నాలుగు కోట్ల జనాభా ఉన్న రాష్ట్రం పరిస్థితి ఏంటి? మార్చి నెలలోనే ఇంత కరువు ఉంటే, ఏప్రిల్, మేలో ప్రజలు నీటికోసం



ఇబ్బందిపడాల్సిందేనా?' అని ప్రశ్నించారు. నేను వరంగల్‌లో పోటీ చేయకుండా నీకు మద్దతిచ్చి గెలిపిస్తే, నువ్వేమో బీజేపీ వాళ్లను గెలిపిస్తున్నావంటూ మండిపడ్డారు. పదిహేను నెల రేవంత్‌రెడ్డి పాలనలో విద్యార్థులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకోకుండా రాహుల్‌గాంధీకి మూటలు మోస్తున్నాడని ఆరోపించారు.

# చంద్రయాన్-5కి కేంద్రం గ్రీన్‌సిగ్నల్

(మొదటి తరువాయి)

జపాన్ సహకారంతో ఈ ప్రయోగం నిర్వహించనున్నట్లు నారాయణన్ చెప్పారు. చంద్రుడి నమూనాలు తీసుకొని వచ్చేందుకు 2027లో చంద్రయాన్-4ను ప్రయోగించనున్నట్లు వెల్లడించారు.

# అబద్ధాలకు వేదికగా అసెంబ్లీ

(మొదటి తరువాయి)

ఏకవచనం వాడకపోయినా, అన్‌పార్లమెంటరీ మాట లేకపోయినా ఆయన్ను సభ నుంచి అన్యాయంగా సస్పెండ్ చేశారని తెలపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సొంత పార్టీ నాయకులపై సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన చరిత్ర రేవంత్‌రెడ్డిదేనని తెలిపారు. అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ సీఎంయేనని విమర్శించారు. అందాల పోటీలే కాదు హైదరాబాదులో తిట్ల పోటీలు నిర్వహించాలని సీఎంకు సూచించారు.ం

# భానుడి భగ భగ

(మొదటి తరువాయి)

గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొన్ని రోజుల పాటు ఉష్ణోగ్రతలు తగ్గుతాయని పేర్కొన్నారు. తెలంగాణ మీదుగా దక్షిణ, ఆగ్నేయ దిశల నుంచి కిందిస్థాయి గాలులు వీస్తున్నాయని తెలిపారు. సోమ, మంగళవా రాల్లో పలు జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశాలున్నాయని సూచించారు. ఈ మేరకు ఆదిలాబాద్, జగిత్యాల, కొమ్రంభీమ్ అసిఫా బాద్, మంచిర్యాల, రాజన్నసిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. పై జిల్లాల్లోని ప్రజలు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు పలు జాగ్రత్తలు తీసుకోవాలనీ, వీలైనంత ఎక్కువ మోతాదులో వాటర్, మరీ ఇబ్బందిగా ఉంటే ఓఆర్ఎస్ తీసుకోవాలని సూచించారు. మిగతా అన్ని జిల్లాల్లో 36 నుంచి 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముండటంతో ఎల్లో హెచ్చరిక చేశారు.

# పాక్ సైనిక కాన్వాయ్‌పై దాడి

(మొదటి తరువాయి)

ఐదుగురు సైనికులు మరణించారని, 12 మంది గాయపడ్డారని స్థానిక మీడియా పేర్కొంది. భద్రతా దళాలు చేపట్టిన కౌంటర్ ఆపరేషన్‌లో ఒక సూసైడ్ బాంబర్ సహా ఐదుగురు ఉగ్రవాదులు మరణించినట్టు వెల్లడించింది. ఆదివారం క్వెట్టా నుంచి టఫ్తాన్‌కు ఏడు బస్సులు, రెండు ఇతర వాహనాలతో సైనికుల కాన్వాయ్ వెళ్తుండగా, ఐఈడీలతో నిండిన ఉగ్రవాదుల వాహనం ఒక బస్సును ఢీకొంది. అదే సమయంలో ఉగ్రవాదులు వారి కాన్వాయ్‌పై రాకెట్ ప్రొపెల్లెడ్ గ్రనేడ్‌లతో దాడి చేశారు. ఇది ఆత్మాహుతి దాడిగా అనుమానిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. డ్రోన్ల ద్వారా ఉగ్రవాదుల కోసం గాలిస్తున్నామని భద్రతా దళాలు తెలిపాయి. కాగా, మిలిటరీ కాన్వాయ్‌పై తాము జరిపిన దాడిలో 90 మంది సైనికులు మరణించారని బీఎల్ఏ ప్రకటించింది. ఆర్మీ ప్రకటించినట్టు కాకుండా, తాము జరిపిన దాడిలో వారికి పూర్తి నష్టం జరిగిందని, ఒక బస్సు పూర్తిగా ధ్వంసమయ్యిందని, వెంటనే తమ బృందం పూర్తిగా ఇంకో బస్‌ను చుట్టుముట్టి వారిని హతమార్చినట్టు బీఎల్ఏ నేత మాజీద్ బ్రిగేడ్ తెలిపారు.

# యెమన్‌పై అమెరికా వైమానిక దాడులు

(మొదటి తరువాయి)



విరుచుకుపడు తూనే ఉంటామని స్పష్టం చేశారు. తీవ్రమైన శిక్షలు, విధ్వంసం, విపత్తు తప్పవని చెప్పారు. గతంలో హైతీలు అలాంటివి ఎన్నడూ చూసి ఉండరని కూడా అన్నారు. 'ధైర్య సాహసాలు ప్రదర్శిస్తున్న మా దళాలు ఉగ్రవాద స్థావరాలపై వైమానిక దాడులు జరుపుతున్నాయి. ఉగ్రవాద నేతలు, వారి క్షిపణి రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా దాడులు కొనసాగుతున్నాయి. అమెరికా నౌకలను, వైమానిక, నావికాదళ ఆస్తులను రక్షించుకోవడానికి ఈ దాడులు చేస్తున్నాం. నౌకాయానానికి స్వేచ్ఛ కల్పించడమే మా ఉద్దేశం' అని ట్రంప్ సోషల్ మీడియా పోస్టులో వివరించారు. ప్రపంచ నౌకా మార్గాలలో సురక్షితంగా, స్వేచ్ఛగా ప్రయాణించేందుకు అమెరికా వాణిజ్య నౌకలను ఏ ఉగ్రవాద శక్తి అడ్డుకోకూడదని ట్రంప్ చెప్పారు. హైతీ రెబల్స్‌కు మద్దతు ఇవ్వవద్దని ఆయన ఇరాన్‌ను హెచ్చరించారు. అమెరికాకు ముప్పు కలిగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. జరిగే దానికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. కాగా దాడులపై హైతీ రెబల్స్ తీవ్రంగా స్పందించారు. ప్రతీకార దాడులు తప్పవని, అందుకు తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. అమెరికా దాడులను 'యుద్ధ నేరం'గా అభివర్ణించారు. అమెరికా చర్యను ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చీ ఖండించారు. తన విదేశాంగ విధానాన్ని శాసించే అధికారం అమెరికాకు లేదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అమెరికా దాడులు చేస్తోందని ఆరోపించారు. హైతీ రెబల్స్ అధీనంలోని రాజధాని సన్నా పైన, సాదా, అల్‌బైదా, రాదా ప్రాంతాల పైన అమెరికా వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో 31 మంది చనిపోయారని, వంద మందికి పైగా గాయపడ్డారని హైతీ రెబల్స్‌కు చెందిన ఆరోగ్య శాఖ ఆదివారం తెలిపింది.

# సంపాదకీయం

## ఆ దోస్తీ భారత్‌కు మేలు చేసేనా?

ప్రపంచ చరిత్రలో మొట్టమొదటి హక్కుల పత్రం మాగ్నాకార్టా అని విశ్వసిస్తారు. క్రీ.శ. 1215లో ఇంగ్లాండ్ రాజు దాన్ని అంగీకరించారు. ప్రపంచంలో మొట్టమొదటి పార్లమెంటుగా ఐస్‌లాండ్ దేశపు అల్థింగ్ అని భావిస్తారు. క్రీ.శ.1262లో ఈ తొలి పార్లమెంటు నేర్పాటు చేశారు. ప్రథమ ద్విసభీయ శాసన వ్యవస్థ చరిత్ర బ్రిటన్‌లో క్రీ.శ.1341లో ప్రారంభమయింది. ప్రథమ లిఖిత రాజ్యాంగం శాన్‌మరినో రిపబ్లిక్‌ది. క్రీ.శ.1600 సంవత్సరం నుంచి ఇది అమల్లో ఉంది. అధికారాల విభజనకు ప్రేరణ 'స్పిరిట్ ఆఫ్ లాస్'. ఫ్రెంచ్ తాత్వికుడు మోంటెస్క్యూ (1889%-1775) రాసిన ఈ ఉద్గ్రంథం అమెరికా రాజ్యాంగ నిర్మాతలకు స్ఫూర్తినిచ్చింది. ఒక దేశ న్యాయ అధికారాలను మొట్టమొదట ఒక సుప్రీంకోర్టుకు అధీనం చేసిన దేశం అమెరికా. సెప్టెంబర్ 24, 1789న సమస్త న్యాయ అధికారాలను సుప్రీంకోర్టుకు అప్పగించారు. రాజ్యాంగబద్ధమైన చరిత్ర ఉన్నతమైన, ప్రశంసనీయమైన పాఠాలు అన్నీ అమెరికా రాజ్యాంగంలో నిర్దిష్టంగా పొందుపరిచారు. భారత రాజ్యాంగ నిర్మాతలతో సహా అనేక దేశాలలో అమెరికా రాజ్యాంగాన్ని అనుకరించారు. యుద్ధాలు, పేదరికం, వ్యాధుల ముప్పుకు ఆస్కారం లేని కొత్త ప్రపంచ వ్యవస్థను నిర్మించేందుకు అమెరికా నాయకత్వంలో స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక దేశాలు మానవాళికి వాగ్దానం చేశాయి. ఆ లక్ష్య పరిపూర్తిలో అవి చాలవరకు సఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో గత మూడు సంవత్సరాలలో, ముఖ్యంగా జనవరి 20, 2025 నుంచి సంభవించిన, సంభవిస్తున్న పరిణామాలు ప్రపంచ ప్రజలను దిగ్భ్రాంతి పరిచాయి. భావావేశాలకు లోను చేస్తున్నాయి. సహేతుకమైన ప్రతిస్పందనలవి. ఎందుకంటే గత మూడేళ్ల పరిణామాలు ప్రపంచానికి ఎనలేని ముప్పు కలిగించేవిగా ఉన్నాయి. స్వార్థపరత్వం రాజ్యమేలే, నిరంకుశాధికార వ్యవస్థలు ప్రబలిపోయేందుకు ఆ పరిణామాలు దోహదం చేసేవిగా ఉన్నాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్ష పదవి మహా శక్తిమంతమైనది. నిర్దిష్టమైన అధికారాలు, ప్రత్యేక అధికారాలతో పాటు అనిర్ణీత అధికారాలు కూడా ఆ పదవికి ఉన్నాయి. పైగా అమెరికా ప్రపంచ అగ్రగామి సంపన్న దేశం అనే వాస్తవం ఆ పదవికి మరింత ప్రాధాన్యాన్ని కల్పిస్తుంది. ఆ అధికారాలను ఉపయోగిచుకుని 19వ శతాబ్దిలో అధ్యక్షుడు విలియం మెక్ కిల్లే అమెరికాను భౌగోళికంగా విస్తరింపచేశాడు. ప్యూరిటో రికో, గువామ్, ఫిలిప్పీన్స్, హవాయిలను అమెరికాకు అనుసంధించాడు. ఇరవయో శతాబ్దిలో ఉడ్రో విల్సన్, ఫ్రాంక్లిన్ డి రూజ్వెల్ట్ లు వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేశారు. తమ కార్యనిర్వాహక అధికారాలను ఉపయోగించి విదేశీయులను నిర్బంధంలోకి తీసుకున్నారు. అలా అరెస్ట్ చేసిన వారిని బలవంతంగా స్వదేశాలకు పంపించివేశారు. రాజకీయ అసమ్మతివాదులను సైతం తీవ్రంగా అణచివేశారు. 21వ శతాబ్దిలో బరాక్ ఒబామా అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండానే లిబియాలో యుద్ధాన్ని ప్రారంభించాడు. యుద్ధ అధికారాల చట్టం%-%1973 కింద ఆయన స్వతంత్ర నిర్ణయం తీసుకున్నాడు ఇతర అధ్యక్షులు సైతం తమ పదవీ అధికారాల పరిమితులను తమ స్వతంత్ర నిర్ణయాలతో పరీక్షించారు. రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం, చర్యలు చేపడుతూనే కాంగ్రెస్ అభిశంసన నుంచి తప్పించుకోగలిగారు. అమెరికా అధ్యక్ష పదవి అధికారాలను మరే అధ్యక్షుడు కంటే ఎక్కువగా ఉపయోగించుకున్నది 47వ అధ్యక్షుడు డోనాల్డ్ జె ట్రంప్. గత ఎనిమిది దశాబ్దాలలో అమెరికా ఎన్నిమార్లు తన మామూలు విధానాలకు భిన్నంగా వ్యవహరించినప్పటికీ, ఎన్నిసార్లు దుస్సాహసాలకు పాల్పడినప్పటికీ స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక దేశాల నాయకుడుగా గౌరవాదరాలు పొందింది. సకల దేశాల ప్రజలు, ప్రభుత్వాలు ప్రపంచ వ్యవహారాలలో అమెరికా అధ్యక్షుడి మాటను, ఆమోదించినా, ఆమోదించకపోయినా, ప్రాధాన్యమిచ్చారు. ప్రపంచ వ్యవస్థ భద్రతకు హామీపడ్డ దేశం అమెరికా. ప్రపంచ శాంతి సంరక్షణకు, విద్యావ్యాసంగాల వికాసానికి, ఆరోగ్య భద్రతకు, మానవ హక్కుల పరిరక్షణకు అమెరికా ప్రభుత్వం ఎన్నో అంతర్జాతీయ సంస్థలను నెలకొల్పి, నిర్వహించింది. అయితే డోనాల్డ్ ట్రంప్ మళ్లీ అధికారానికి వచ్చిన రెండు నెలల లోగానే అమెరికా ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలిగిందిబీ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సమితికి, యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీకి నిధులు నిలిపివేస్తామని, అసలు ఆ సంస్థ నుంచి ఉపసంహరించుకుంటామని అమెరికా బెదిరిస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు ఇప్పటికే యుఎస్ ఎయిడ్‌ను మూసివేశారు. ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో సహాయ కార్యక్రమాల అమలు పూర్తిగా నిలిచి పోయింది. అలాగే నాటో నుంచి కూడా వైదొలుగుతామని, యూరోపియన్ మిత్ర దేశాలకు గతంలో వలే ఎటువంటి సహాయ సహకారాలు అందించే ప్రసక్తి లేదని ట్రంప్ మహాశయుడే స్వయంగా ప్రకటించాడు. డోనాల్డ్ ట్రంప్ విచిత్రమైన వ్యక్తి. స్నేహితుడు శత్రువు అయిపోయాడు (ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ), శత్రువు మిత్రుడు కావచ్చు (రష్యా అధ్యక్షుడు పుతిన్). పొరుగు దేశం సువిశాల కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా ఉండాలని ఆయన ప్రగాఢంగా అభిలషిస్తున్నాడు. అమెరికాలో చేరమని గ్రీన్ ల్యాండ్‌కు బహిరంగంగా ఆహ్వానం పలికాడు. అంతటితో ఆగకుండా ఏదో ఒక విధంగా గ్రీన్ ల్యాండ్‌ను తమ దేశంలో కలుపుకుంటామని' నర్మగర్భితమైన హెచ్చరికను ట్రంప్ జారీ చేశాడు .డోనాల్డ్ ట్రంప్‌కు అమెరికా ప్రయోజనాలే ముఖ్యం. శత్రువు (చైనా), మిత్రుడు (భారత్) మధ్య ఎటువంటి భేదాన్ని చూపరు. 'నేను నా జీవితమంతా ఎన్నో ఒప్పందాలు చేసుకున్నాను' అని ఆయన ఘనంగా చెప్పుకున్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడిని చర్చలకు ఆహ్వానించి, అవమానపరిచి, పంపించివేసిన ట్రంప్ 'ఒప్పందానికి సిద్ధమయినప్పుడే మళ్లీ వైట్‌హౌజ్‌కు రండి' అని జెలెన్ స్కీని ఆహ్వానించాడు బహుశా, ఉక్రెయిన్‌లో లభించే అరుదైన ఖనిజ సంపద విషయమై ఒప్పందం కుదుర్చుకునేందుకు కాబోలు! రష్యాతో యుద్ధంలో సహాయపడుతున్నందుకు ఉక్రెయిన్ తన ఖనిజ సంపదను అమెరికాకు ఇవ్వాలన్నది ట్రంప్ వాదన మరి. రాజనీతిజ్ఞతను వ్యాపార లావాదేవీగా మార్చి వేసిన ఘనత ట్రంప్‌దే అనడంలో సందేహం లేదు. అత్యంత శక్తిమంతమైన పదవిలో ఉన్న ఇటువంటి వ్యక్తితో ప్రపంచం ఏమవనున్నది? ట్రంప్ విధానాల పర్యవసానాలు మన దేశం విషయంలో ఎలా ఉంటాయి? ప్రపంచ స్థాయిలో చూస్తే నిరంకుశ పాలకులు అయిన ట్రంప్, పుతిన్, క్సి జిన్‌పింగ్‌లు తమ ప్రయోజనాలకు ఏకమయ్యే అవకాశమున్నది. వారు తాము కోరుకుంటున్న ఇరుగు పొరుగు దేశాలను స్వాధీనం చేసుకునేందుకు తప్పక ప్రయత్నిస్తారు. ట్రంప్ ఇప్పటికే పనామా కాలువ, కెనడా, గ్రీన్‌ల్యాండ్, గాజాపై కన్ను వేశారుబీ ఇప్పటికే క్రిమియా, అబ్కాజియా, దక్షిణ ఒస్సెటియాను కలిపివేసుకున్న రష్యా ఉక్రెయిన్‌ను కైవశం చేసుకోవడానికే యుద్ధానికి దిగింది. బహుశా జార్జియాను కలిపివేసుకోవడానికి కూడా ప్రయత్నించవచ్చు.

## దక్షిణాది ఆందోళనలూ, సనాతన సమర్థకులూ




మార్చి 22న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నయ్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం దేశవ్యాపితంగా చర్చకు దారితీస్తున్నది. ఏకపక్షంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయడం దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే ఆందోళనతో నిర్వహిస్తున్న ఈ సమావేశానికి హాజరవుతున్నట్టు కేరళ, తెలంగాణ, కర్నాటక ముఖ్యమంత్రులు పినరయి విజయన్, రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య ప్రకటించారు. ప్రతిపక్షంలో ఉన్న వైఎస్ఆర్‌పార్టీ అధినేత జగన్‌నూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించారు. ఒరిస్సా బీజేడీ ముఖ్యమంత్రి మాజీని, బెంగాల్ సీఎం, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీని కూడా పిలిచారని చెబుతున్నారు. ఇంకా 'ఆప్' వంటి పలు రాజకీయ పార్టీల అధినేతలను కూడా ఆహ్వానించారు. ఇండియా వేదిక 2024 ఎన్నికలతో ముగిసిపోయిందని సీపీఐ(ఎం) జాతీయ సమన్వయకర్త ప్రకాశ్‌కరత్ చెప్పిన నేపథ్యంలో రాజకీయ చర్చకాకపోయినా రాజ్యాంగ అంశంపై జరిగే ఒక విస్తృతమైన రాజకీయ సమీ కరణ వేదికగా ఈ సమావేశం దృష్టిని ఆకర్షించడంలో ఆశ్చర్యం లేదు. సరిగ్గా ఈ నేపథ్యంలోనే హిందీని బల వంతంగా రుద్దడం కూడా పునర్విభజన చర్చకు తోడై వేడి పెరిగింది.


### ఎదురుదాడి దేనికి?

ఈ సమావేశం ఇంకా జరగకముందే బీజేపీ, దాని భాగస్వాములైన జనసేన టీడీపీ, జనసేన వంటివి ప్రత్యక్షంగా పరోక్షంగా దాడి చేస్తున్నాయి. బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు, ఎంపీ లక్ష్మణ్ దేశాన్ని విభజించే రాజకీయాల కోసం చెన్నరులో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలసి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ఈ దేశం ఏమైనా కేక్‌లా కోసుకుతినడానికా? అంటూ ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిఠాపురం జయకేతనం సభలో చేసిన వ్యాఖ్య ఇందుకు పరాకాష్ట. ఇదేదో భాషల మధ్య, ఉత్తరాది దక్షిణాది మధ్య, మతాల మధ్య యుద్ధమన్నట్టు పవన్ వ్యాఖ్యలు సాగాయి. తెలుగువారి పట్ల తమిళులు వివక్ష చూపిస్తారని ఆరోపించడమే గాక షరామామూలుగా తన సనాతన మంత్రంతో లౌకికతత్వంపైన విశృంఖల వ్యాఖ్యలకు ఆయన పాల్పడ్డారు. అసలు వివాదానికి కారణమైన కేంద్ర బీజేపీని నెత్తినెత్తుకుని ఉత్తరాది దక్షిణాది తేడాలేమిటని లౌకిక పార్టీలపై చిందులేశారు.మరోవైపున మంత్రి లోకేశ్ అనేక భాషలు నేర్చుకుంటే తప్పేమిటని హిందీ రుద్దే ప్రయత్నాలకు వంతపాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విషయానికి వస్తే నియోజకవర్గాలు తగ్గుతాయనేది కేవలం ఊహాగానంగా ఉందంటూ దాటవేశారు. (మళ్లీ ఆయనే 2029 నాటికి మహిళా రిజర్వేషన్ కింద ఏపీ శాసనసభలో డెబ్బయి స్థానాలు పెరుగుతాయని సభ సాక్షిగా ఊహించి చెప్పారు. లోక్‌సభలో పెరగకుండా శాసనసభలో మాత్రమే పెరిగే అవకాశముండదని వేరే చెప్పనవసరం లేదు.) దక్షిణాదికి ఒక్కసీటు కూడా తగ్గబోదని హోంమంత్రి అమిత్‌షా ఇటీవల చెప్పడాన్ని ఇలాంటి వారు ప్రస్తావిస్తున్నారు. కానీ ఇక్కడ తగ్గకపోయినా అక్కడ పెరిగితే కథ మళ్లీ మొదటికి వస్తుంది కదా అని దక్షిణాది నాయకులు వేసే ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. కనుక పునర్విభజన అయినా, హిందీ భాషను రుద్దడమైనా పూర్తి వివరాలు చెప్పకుండా కేంద్రం ఏకపక్షంగా వ్యవహరించడం వల్ల ఉత్పన్నమైన పరిస్థితి ఇది. పవన్ వంటివారు దక్షిణాది మోడీల్లా మారిపోయి ఎదురుదాడి చేసినంత మాత్రాన,చంద్రబాబు లోకేశ్ దాటేసినంత మాత్రాన ఒక వాస్తవ సమస్య లేకుండా పోదు. బీజేపీతో అనుకూలంగా ఉండే జగన్ కూడా తమ ఎంపీల సమావేశంలో ఈ అంశంపై పూర్తి చర్చ తర్వాతే నిర్ణయం తీసుకోవాలని చెప్పారని అంటున్నారు. చెన్నై సమావేశానికి ఆయన కాకపోయినా వైసీపీ ఎంపీలు హాజరయ్యే అవకాశముందని ఆ పార్టీవర్గాలు చెబుతున్నాయి గానీ నిజంగా ఏం జరుగుతుందో చూడాలి. ముందే చెప్పినట్టు ఈ విషయం వరకూ బీఆర్ఎస్ కూడా హాజరవుతానని ప్రకటించింది. కాకపోతే ఆ సమయంలో కూడా రేవంత్ సర్కారుకు సంస్కారం లేదనీ, స్టాలిన్‌కు సంస్కారం ఉంది గనక పిలిచారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. 2023 శాసనసభ ఎన్నికలకు కాస్త ముందు నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీజేపీపై విమర్శలు తగ్గించి కాంగ్రెస్‌పైనే కేంద్రీకరించడం తెలిసిన విషయమే. ఏతావాతా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక పరిస్థితి కూడా ఈ దక్షిణాది సమ్మేళనంలో ఎలా వ్యక్తమవుతుందనేది మరో అంశం.

### పునర్విభజన రహస్యం?

ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నట్టు నియోజకవర్గాల తగ్గింపు అనేది ఊహాజనితమైన ప్రశ్న కాదు. పినరాయి విజయన్ దీనిపై స్పష్టమైన ప్రకటనే చేశారు.గతంలో చాలాసార్లు చెప్పుకున్నట్టు జాతీయ విధానంలో భాగంగా జనాభా తగ్గింపు కృషిలో జయప్రదమైన దక్షిణాది రాష్ట్రాల స్థానాల సంఖ్య తగ్గించడం కన్నా పొరబాటుండదు. అదే సమయంలో బీహార్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలు జనాభా విపరీతంగా పెరుగుతున్నా అదుపు చేయనందుకు సత్కరించినట్టు సీట్లు పెంచడమూ తప్పే అవుతుంది. చంద్రబాబు, స్టాలిన్ కూడా ఏ అధ్యయనం లేకుండా చెబుతున్నట్టు జనాభా పెంచేయమని పిలుపివ్వడమూ కాదు. కేంద్ర విధానం రాజ్యాంగబద్ధంగా, శాస్త్రీయంగా ఉండాలని పినరాయి తన ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రతిరాష్ట్రానికీ ఇప్పుడున్న సీట్ల శాతం తగ్గకూడదు.జనాభా తగ్గించినందుకు సీట్ల తగ్గింపు శిక్ష కాకూడదు. 1952, 1963,1973లో అంటే ప్రతి దశాబ్దికి ఒకసారి జనాభా లెక్కల తర్వాత నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అయితే 1976లో 42వ రాజ్యాంగ సవరణతో దాన్ని నిలిపేసి 2001 తర్వాత మళ్లీ చేపట్టాలని నిర్ణయించారు. ఈలోగా జనాభా నియంత్రణను ప్రోత్సహించి వివిధ రాష్ట్రాల మధ్య జనాభా అసమానతలు తగ్గించాలనేది ఇక్కడ ఉద్దేశం. 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం దీన్ని 2031 వరకూ నిలిపేశారు. ఇప్పుడు హఠాత్తుగా ఆ చర్చ ముందుకు తెచ్చిన కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు నిష్పత్తి ప్రకారమే సీట్లు ఉంటాయి గానీ తగ్గబోవని మాట్లాడుతున్నది. అయితే ఇక్కడ సమస్య ఏమిటో పినరాయి సూటిగానే లేవనెత్తారు. సీట్ల నిష్పత్తిని కాపాడతారా లేక జనాభా నిష్పత్తిని కాపాడతారా? ఇందులో ఏది పాటించినా సీట్లు తగ్గుతాయని తేల్చిచెప్పారు. గతంలో 1952లో అప్పటి దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటా లోక్‌సభలో 25.35శాతం వుంటే 1967 నాటికి అది 24.13శాతానికి తగ్గింది.1977లో ఉన్నవాటిని స్తంభింపచేసేనాటికి ఈ వాటా 23.85శాతానికి దిగజారింది. మామూలుగానే ఇంత తగ్గుదల కనిపిస్తుంటే ఇప్పుడు పెద్ద ఎత్తున జరిగిన జనాభా తగ్గింపు తర్వాత ఇది మరీ కోతపడటం అనివార్యం.కనుకనే పినరాయి వంటివారు ముందు మీ పునర్విభజన ప్రాతిపదిక ఏంటో చెప్పి సీట్ల విషయంలో న్యాయం జరిగేలా హామీ కల్పించి తర్వాతే అడుగు ముందుకేయాలంటున్నారు. ఇదేదో సీట్లు, పార్టీల సమస్యగా చూస్తే పొరబాటు.

## అహంకారోక్తి!




ఎంత మదమెంత కావరమెంత పొగరు" అని పింగళి నాగేంద్రగారు సినిమాల్లో రాసిన మాటలు ఈ సందర్భానికి సరిగ్గా సరిపోయేట్టున్నాయి. నోటి బలుపని కూడా వర్ణించుకోవచ్చు. వీళ్లు ఈ దేశాన్ని ఏలుతున్న మంత్రులా! లేక ప్రాంతాలకు, వాళ్ల వాళ్ల సంస్థలకు నియమించబడినవాళ్లా! దేశం మొత్తానికి, ప్రజలకు బాధ్యత వహించాల్సిన మంత్రుల భాషణం ఇంత దారుణంగా ఉండటం అత్యంత గర్హణీయం. పార్లమెంటులోనే కాదు, ప్రజలందరూ ప్రతిస్పందించాల్సిన విషయమిది. అది నేడు తమిళ ప్రజలకు సంబంధించినదే కావచ్చు. రేపు ఎవరినైనా అనటానికి వెనుకాడనితనమే కనపడుతున్నది. పార్లమెంట్ సాక్షిగా కేంద్రమంత్రి, అందులోనూ విద్యాశాఖ మంత్రి తమిళప్రజలను అనాగరికులంటూ వ్యాఖ్యానించడం తీవ్రమైన విషయం. గతంలోనూ ఈ 'ఉత్తర' కుమా రులు ద్రావిడులు నల్లవాళ్లని హీనంగా మాట్లాడటం విన్నాం.ఈ దేశంలోని ఒక ప్రాంత ప్రజలను అనాగరికులని అవమానించే పనికి ఒక మంత్రి పూనుకోవడాన్ని ముక్తకంఠంతో ఖండించాల్సిన విషయం. అందుకే సభలోని డి.ఎం.కె సభ్యులు ఆయనపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ముఖ్యంగా ఈ సంభాషణ చోటుచేసుకోవడానికి కారణం, త్రిభాషా సూత్రాన్ని తమిళనాడు అమలు చేయడం లేదన్న అక్కసుతో చేసిన వ్యాఖ్య. తమిళులు ఎప్పటినుంచో హిందీభాషను వారిపై రుద్దడాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి2020) ప్రకారం మూడు భాషలు నేర్చు కోవాలని నిర్దేశిస్తున్నది.పరోక్షంగా హిందీని దేశమంతా రుద్దేందుకు ప్రయత్నం సాగుతోంది. విద్య ఉమ్మడి జాబితాలో ఉంది కనుక, రాష్ట్ర ప్రభుత్వ విధానం ప్రకారం ద్విభాషా విధానాన్ని కొనసాగిస్తామని తమిళనాడు అంటున్నది. ఉత్తర భారతంలో కూడా ద్రావిడభాషలు అమలు కావడం లేదు. అసలు ఒక లిపిలేని భాషను ఎక్కువ మంది మాట్లాడు తున్నారని అధికార భాషగా చేసి, అందరూ నేర్వాలని ఆంక్షలు పెట్టడమేమిటని విమర్శకుల వాదన. ఇది ఉత్తర భారత ఆధిపత్యాన్ని , కేంద్రీకృతతత్వాన్ని అమలు చేయడంలో భాగమనీ, ఆరోపణలు తలెత్తుతున్నాయి. ఇందులో భాషలపై ద్వేషాలు ఏమీలేవు.ఎవరైనా ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు. భాషలను ప్రేమించనూవచ్చు. కానీ ఒక ఆధిపత్య ధోరణిలో భాగంగా భాషను రుద్దడాన్ని ఎవరూ అంగీకరించరు.ద్రావిడ ప్రాంతంపై హిందీని రుద్దడమే కాదు, ఉత్తర భారతంలోని అనేక ప్రాంతీయ భాషలు హిందీ ఆధిపత్యం వల్ల కనుమరుగై పోయాయనీ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. ఇదిలా ఉంటే, త్రిభాషా విధానాన్ని అమలు చేయకపోతే విద్యారంగానికి నిధులు నిలిపివేస్తామని కేంద్ర ప్రభుత్వం బెదిరించడం, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటం సరి అయినది కాదు.

తమపై బలవంతంగా హిందీని రుద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని మండిపడుతున్న తమిళనాడు ప్రభుత్వం, తాను ప్రవేశపెట్టే బడ్జెట్ లోగోనూ మార్చేసింది. దేవనాగరి లిపిలో ఉండే రూపాయి చిహ్నం స్థానంలో తమిళ రూపాయి అక్షరాన్ని ఉంచింది. 'ఎల్లోర్ కుమ్ ఎల్లామ్'(అందరి కోసం అన్నీ) అని రాసి ఉన్న లోగోను విడుదల చేసింది. మాభాషను, నాగరికతను పార్లమెంటులో అపహాస్యం చేస్తుంటే, మేము దానిని రక్షించుకోవాలి కదా! అని తెలిపింది. ఇదిప్పుడు భాషాభిమానం, ఆత్మాభిమానం, ఆత్మగౌరవంగా చర్చ జరుగుతోంది. ఇదిలా కొనసాగుతుండగా కేంద్రం మరో అంశాన్ని ముందుకు తెచ్చింది. దేశంలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ. దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలిగే విధంగా ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ఉందని పెద్దఎత్తున విమర్శలొస్తున్నాయి. జనాభా ప్రాతిపదికన ఉత్తరాదిన పార్లమెంటు సీట్లు పెంచి, దక్షిణాదికి పెరగకపోతే, దక్షిణ భారతం యొక్క ప్రాధాన్యత తగ్గిపోతుంది. ఇది రాజ్యాంగ సమాఖ్య వ్యవస్థకు పూర్తి వ్యతిరేకమని, ఈ రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభిప్రాయపడుతున్నారు.మనం పరి శీలించినట్లయితే, బీజేపీ విస్తరణకు దక్షిణ భారతదేశం పెద్ద ఆటంకంగా ఉన్న విషయం పదేండ్లుగా కనపడుతున్నది. తన కేంద్రీకృత జమిలి ఎన్నికల విధానాన్ని నెగ్గించుకోవటానికి దాని పార్లమెంటు సంఖ్యాబలం సరిపోవడం లేదు. అందుకని ఏ విధంగానైనా డీలిమిటేషన్ ప్రక్రియలో ఉత్తరాదిలో సంఖ్యను పెంచుకోవాలనే ఆలోచనతో వాళ్లు ముందుకు పోతున్నారు. ఇది గమనించిన తమిళనాడు, ఈ నెల 22న దక్షిణాది రాష్ట్రాల అన్ని పార్టీల నాయ కులను, ముఖ్యమంత్రులను పిలిచి సమావేశం ఏర్పాటు చేస్తున్నది. ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఏమీ స్పందించలేదు. కాగా పిల్లల్ని ఎక్కువ కనండి, జనాభా పెంచండి అని పిలుపునిస్తున్నారు. కుటుంబ నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను ఈ రకంగా తగ్గించే చర్యలను తిప్పికొట్టాల్సి ఉంది. బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్షాపూరితంగా, కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్ర వైఖరిని ఎండగట్టాలి. అహంకారంతో దక్షిణాది ప్రజలపై చేస్తున్న వ్యాఖ్యలను ఖండించాలి.

# అసెంబ్లీ స్పీకర్ నూ అవమానించడం సరైంది కాదు

**-దళిత స్పీకర్ కాబట్టే ఏకవచనంతో మాట్లాడారు**
**-కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్**
**-మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మల దగ్ధం**



**గణపురం మార్చి 16 తరంగాలు:** అసెంబ్లీ స్పీకర్ నూ అవమానించడం సరైన పద్ధతి కాదనీ దళిత స్పీకర్ కాబట్టే ఏకవచనంతో మాట్లాడారని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గణపురం మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి, దిష్టిబొమ్మల దగ్ధం చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. పి ఎస్ ఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్. మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా. బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు. రైతు విభాగం మండల అధ్యక్షుడు చింతిరెడ్డి సమ్మి రెడ్డి. మాజీ ఎంపీపీ రామేశ్వరరావు. మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్. మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ. ధర్మ రావు పేట గ్రామ పంచాయతీ అధ్యక్షుడు జిలు పురపు సాయిలు. సీనియర్ నాయకులు దుర్గయ్య. మొగిలి శంకర్. బాబు యాదవ్. మామిండ్ల మల్లేష్ యాదవ్. ఎస్ కే జానీ. పరుష రవీందర్. దూడపాక పున్నం. ఓడపెల్లి దేవేందర్. తక్కెళ్ళపల్లి దేవేందర్రావు. ఆలూరి మొగిలి. ఆకుల రవి. తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించాలి**
**-డి ఎ లు విడుదల చేసి, పిఆర్ సి ని ప్రకటించాలి.**
**-డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి**




**గణపురం మార్చి 16 తరంగాలు:** ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించాలనిడి ఎ లు విడుదల చేసి, పిఆర్ సి ని ప్రకటించాలని డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం డి టి ఎఫ్ గణపురం మండల కమిటీ ప్రధాన కార్యదర్శి .రాంబాబుఆధ్వర్యంలో మండల కేంద్రం లోని గణపురం ఉన్నత పాఠశాలలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో ఆవేదనతో పెండింగ్ డి ఏ ల కొసం ఎదురుచూస్తూ నిరాశ చెందుతున్నారని, గత ప్రభుత్వంలో మాదిరిగా ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు విద్యారంగ సమస్యలతో పాటు ఆర్థికపరమైన అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలోనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పాఠశాలల్లో ఉన్న అసౌకర్యాలను లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ వీరన్న, మాట్లాడుతూ జరుగబోయే 10వ తరగతి పరీక్షలు జరిగే సందర్భంగా విద్యార్థులకు గాని,ఇన్విజిలేటర్ లకు గాని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

# ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని కలపాలని కథం తొక్కిన మహేశ్వరం మండల నాయకులు.





**-మహేశ్వరం మండలం రోజురోజుకు అభివృద్ధికి ఆమడ దూరం.**
**-మహేశ్వరం మండలంలో ఉన్న 33 గ్రామాలు ఫ్యూచర్ సిటీలో కలపాలి.**
**-మహేశ్వరం మండల అఖిలపక్ష నాయకుల డిమాండ్.**

**మహేశ్వరం, మార్చి 16 తరంగాలు:** మహేశ్వరం మండలాన్ని 33 గ్రామాలతో కలిపి ఫ్యూచర్ సిటీలో కలపాలని మహేశ్వరం మండల అఖిలపక్ష నాయకులు ఆదివారం పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ బిల్డింగ్ లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి, సిపిఎం పార్టీల నాయకులు మాట్లాడుతూ.. రోజురోజుకు మహేశ్వరం మండలం ఉనికి కోల్పోతుందని నాయకులు ఆవేదన వ్యక్తపరిచారు. ఫోర్త్ సిటీలో కలిపితే మహేశ్వరం మండలం శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. మహేశ్వరం మండలంలో సరైన నాయకులు లేక మహేశ్వరం మండలం వెనుకబాటుకు గురవుతుందని తెలిపారు. ఇక్కడి నాయకుల అనైక్యత వల్లనే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. నియోజకవర్గం ఏర్పడి దాదాపు 15 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందని అన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం రాజకీయాలను పక్కనపెట్టి ముందుకు సాగాలని అన్నారు. మహేశ్వరం నుండి అన్ని కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ఎందుకు మాట్లాడడం లేదని అన్నారు. కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, సిపిఎం, బీఎస్పీ నాయకులను కలుపుకొని పోయి పెద్ద ఎత్తున ఉద్యమానికి తెరలేపాలని అన్నారు. మహేశ్వరంలో జరుగుతున్న ఉద్యమానికి ఇతర పార్టీల నాయకుల మద్దతును కోరి ముందుకు సాగాలని వారు సూచించారు. రాజకీయాలను పక్కనపెట్టి ఐక్యతతో ముందుకు సాగుదాం అని అన్నారు. మంగళవారం ఉదయం కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్ లో జరిగే జేఏసీ కమిటీ సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, బస్వ పాపయ్య గౌడ్, కడారి జంగయ్య, టి. యాదీష్, వట్టెలమల్లేష్ యాదవ్, కాకీ ఈశ్వర్ ముదిరాజ్, బంగారు గల్ల లాజర్, కర్నాటి మనోహర్, సుదర్శన్ రెడ్డి. నేనావత్ రాజు నాయక్, సుదర్శన్ యాదవ్. శ్రావణ్,పి. బాలరాజ్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ కందిరమేష్, బుర మోనినరసింహ యాదవ్,దేశ నాయక్,దత్తు నాయక్, స్వర్ణ గంటిసుభాష్,వత్తులనారాయణ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ గణపురం మండల శాఖ నూతన కమిటీ ఎన్నిక





**గణపురం ,మార్చి 16 తరంగాలు:** గణపురం మండల డిటిఎఫ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చేరాల రాంబాబు ఉపాధ్యక్షులు పాశికంటి సురేందర్ ఆడపు చంద్రకళ ముక్కెర సుమలత ప్రధాన కార్యదర్శి గా అలోతూ రాజు కార్యదర్శులుగా తిరుమల రెడ్డి,శివరాణి సురేష్ బాబు జువేరియాజి జిల్లా కౌన్సిలర్లు గా వేంకటేశ్వర చారి జయ, లక్ష్మారెడ్డి, కన్వీనర్ గా సదానందం, కండే సుస్మిత అనుషలు ఎన్నికయ్యారు.

# మృతుడు శ్యామల రమేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందచేత

**కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి**



**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలో శనివారం రోజు ఉదయం ఆత్మకూరు-తిమ్మపురం (ఎక్స్ రోడ్)చౌరస్తా వద్ద బస్సు యాక్సిడెంట్ లో మరణించిన తిమ్మాపురం గ్రామవాసి శ్యామల రమేష్ (34 )కుటుంబానికి ఆదివారం రోజు కెహెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి తరపున 10000/-ల రూపాయల ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమురెల్లి నర్సిరెడ్డి, తాజామాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు గొడ్డటి శ్రీనివాస్ యాదవ్,తుమ్మల నర్సిరెడ్డి, తుమ్మల మహేందర్ రెడ్డి, తొలుపునూరి మల్లయ్య, తొలుపునూరి సత్తయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బొంత రవి, కోసన అబ్బయ్య,కోసన సత్తయ్య, కొసన నర్సయ్య,కొసన సోమయ్య, నాగం మల్లారెడ్డి, తొలుపునూరి నర్సయ్య, ఏనుగు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చిచ్చర పిడుగు చెస్ లో ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయ

**-9:41నిమిషాల్లో 180 బోర్డ్ ల పై వేగంగా పావులు కదుపుతూ చెక్ మేట్ లు**
**-నారా దేవాన్ష్ రికార్డ్ బ్రేక్ చేస్తూ సరికొత్త రికార్డ్**
**-ఆటతో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాలి**
**-బీసీ కమిషన్ సభ్యుడు సురేందర్**




**మిర్యాలగూడ మార్చి 16 తరంగాలు:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో 180 చదరంగం బోర్డులపై ఏకధాటిగా. అత్యంత వేగంగా పావులు కదుపుతూ కేవలం 9నిముషాల 41సెకను లలో చెక్ మేట్ లు పెట్టి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు మిర్యాలగూడ పట్టణానికి చెందిన 10 సంవత్సరాల చిన్నారి గుండా కార్తికేయ. గతంలో ఇదే సమస్యను 11:59 నిమిషాలలో పరిష్కరించి ప్రపంచ రికార్డు సాధించిన నారా దేవాన్ష్ రికార్డును బ్రేక్ చేస్తూ కార్తికేయ ఈ ఘనతను సాధించి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించాడు. మిర్యాలగూడ పట్టణం లోని మహా టీవీ రిపోర్టర్ గుండా మహేష్,చంద్రకళ దంపతుల కుమారుడైన 10ఏళ్ల కార్తికేయ స్థానిక సంస్కృతి పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నాడు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి లో డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంపిటీషన్ లో ఈ ఘనత సాధించాడు. నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులుగా అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు ఆశ, అంకిత్ గౌడ్, అరవింద్ ల సమక్షం లో ఏర్పాటుచేసిన ప్రతిభా పరీక్ష లో 9:41 నిమిషాలలో ఘనత సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అతని ప్రతిభను గుర్తిస్తూ నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ ధ్రువీకరణ సర్టిఫికెట్,రివార్డు ను అందజేశారు. చిన్నతనం నుండే చెస్ క్రీడపై కార్తికేయ ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ ఆన్లైన్ కోచింగ్ ఇప్పించారు. అనంతరం ఇటీవల మిర్యాలగూడ లో అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి, కోచ్ మాశెట్టి దివ్యశ్రీ ఏర్పాటు చేసిన డైమండ్ చెస్ అకాడమీలో నాలుగు నెలలుగా శిక్షణ పొందుతూ రాటుతేలాడు. ఆటతో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాలి - బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే అత్యంత మేధా సంపత్తితో ఆడే చదరంగంలో ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయను ప్రత్యేకంగా అభినందించారు. ఆటలు మరింత నైపుణ్యం పొంది ప్రపంచ స్థాయి గుర్తింపును పొందాలని ఆకాంక్షించారు. చిన్నారిని ప్రతిభావంతుడి గా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను, కోచ్ దివ్యశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు అకాడమీ నెలకొల్పిన దివ్యశ్రీని, ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాశెట్టి శ్రీనివాస్, గీత, పల్లి రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన పెద్ది



**నర్సంపేట మార్చి 16 తరంగాలు:** దుగ్గొండి మండలం కేశవపురం బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొంతల సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం సాయికుమార్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు నియోజకవర్గం యూత్ కన్వీనర్ శానబోయిన రాజకుమార్ మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వివాహాది శుభకార్యాలకు హాజరైన పెద్ది దంపతులు





**నర్సంపేట మార్చి 16 తరంగాలు:** నల్లవెల్లి మండలంలో ఆదివారం జరిగిన పలు వివాహాది శుభకార్యాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు హాజరైనారు. మండలంలోని రుద్రగూడెం వల్లే నరసయ్య పల్లె కొండాపురం మూడు చెక్కలపల్లి ముచింపుల తండా నల్లబెల్లి గ్రామాల్లో జరిగిన పలు వివాహ శుభకార్యాలకు పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు హాజరై నూతన వధూవరులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు మాజీ మండల పార్టీ





అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా మాజీ సర్పంచులు రాజారామ్ తిరుపతి అమరేందర్ శ్రీదేవి గుగులోతు రాము రాజు మాజీ ఎంపీటీసీ సూరయ్య లింగారెడ్డి దేవ్ సింగ్ తో పాటు ముఖ్య నాయకులు రవి చిన్న గుమ్మడి వేణు వేల్పుల రవి తో పాటు ఆయా గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షల సమయంలో
# మానసిక ఒత్తిడికి గురికావద్దు





**-శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య**
**-పాఠశాలలో ఘనంగా ఫేర్వెల్ వేడుకలు**

**గణపురం మార్చి 16 తరంగాలు** విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికావద్దని శ్రీ నేతాజీ పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య తెలిపారు. ఆదివారం మండలంలోని బస్వరాజు పల్లి గ్రామంలోని శ్రీ నేతాజీ పాఠశాలల్లో ఫేర్వెల్ డే వేడుకలను 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు భయంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడు ఉన్నతమైన స్థానానికి చేరుకోగలుగుతారని తెలిపారు. ఇప్పటివరకు చదివింది ఏమాత్రం వృధా కాదని పరీక్షల సమయంలో ధైర్యంతో , ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే విజయం మీదే అవుతుందని అన్నారు. పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడిని అధిగమించి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ , విశ్రాంతిని, మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. పరీక్షల్లో మంచి ఉత్తినను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు ,జిల్లాకు ,రాష్ట్రానికి మన దేశానికి సేవలు అందించే బాధ్యతగల భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పదవ తరగతి మరియు 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లె రవికుమార్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజున కాలు ఫ్రాక్చర్ గాయం నుంచి కోలుకుంటున్న తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ను ఎల్బీనగర్ లోని ఆయన నివాసంలో పరామర్శించినారు.వీరితోపాటు గీతా కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రామనర్సింహా రెడ్డి పార్దీవ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీ కి చెందిన సోలిపురం రామనర్సింహా రెడ్డి తెల్లవారు జామున మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ లు స్వర్గస్తులైన సోలిపురం రామనర్సింహా రెడ్డి పార్దీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,నాయకులు పల్లెర్ల తాజామాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లా రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, దొంతరబోయిన భాస్కర్,దిగొజు నర్సింహా చారి, రంగ స్వామి, శ్రీను, బొబ్బలి అంజిరెడ్డి,కోరే మల్లేశం, ఆలెటి నరసింహ, వెల్మకన్నె సత్య నారాయణ,నాగం బుచ్చి రెడ్డి,నోముల యాదగిరి, తొండల అనిల్,జిల్లాల మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైరా నుండి గన్నవరం నెమలి వరకు బస్సు పునరుద్ధరణ




**-ప్రారంభించిన నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 16(తరంగాలు)** 2025 మార్చి 16 న వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీల వెంకట నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా కొత్త ఆర్టీసీ సర్వీస్ రూట్ ను పునరుద్ధరించారు.ఆ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ఆర్టీసీ సర్వీసును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... పునరుద్ధరించబడిన బస్సు సర్వీసులను ప్రజలు విరివిగా వాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు బొర్రా రాజశేఖర్,వడ్డే నారాయణరావు,ఏదునూరి సీతారాములు, సుతకని జైపాల్,కట్ల రంగారావు, నర్వానేని అశోక్,షేక్ రఫీ,మచ్చ బుజ్జి,శ్రీరామనేని తిరుపతిరావు, బేడీకే రత్నం,పాలేటి నరసింహారావు, బోళ్ళ గంగారావు,పణితి శ్రీను,పమ్మి అశోక్, గుగులోతూ రాము, శీలం నాగిరెడ్డి,తెళ్ళూరి వీరయ్య, మచ్చ రామారావు,శీలం చంద్రశేఖర్ రెడ్డి,మల్లు రామకృష్ణ, ధర్నా రాజశేఖర్,చింతనిప్పు మాధవరావు, అది ఆనందరావు,తాళ్ళ వసంతరావు ,పినపాక రాజు,వీరంశెట్టి సీతారాములు,ఏదునూరి శ్రీను,బండి వెంకటేశ్వర్లు,అయిలూరి కృష్ణారెడ్డి, కారుమంచి లచ్చులు,కారుమంచి జమాలయ్య, కారుమంచి రమేష్,కారుమంచి యాకోబు, యతమల రవీందర్ రెడ్డి,శీలం శ్రీనివాస్ రెడ్డి,కట్ల సంతోష్,మధిర ఆర్టీసీ డిపో మేనేజర్,వన్నవరపు ఏడుకొండలు,మహిళా కాంగ్రెస్ నాయకులు మాజీ గన్నవరం సర్పంచ్ శీలం సీతారావమ్మ,మాజీ గన్నవరం ఎంపీటీసీ యరమల సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దహన కార్యక్రమం



**నారాయణపేట జిల్లా:మార్చి 16(తరంగాలు):** మక్తల్ నియోజకవర్గం లోని నర్వ మండల కేంద్రంలో, మొన్న అసెంబ్లీలో దళిత స్పీకర్ అయినటువంటి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై బిఆర్ఎస్ శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి గారు ఏక వచనంతో అనుచిత వ్యాఖ్యలు చేసినందున ఈరోజు నర్వ మండల కేంద్రంలో జగదీశ్వర్ రెడ్డి మరియు కేటీఆర్ గార్ల దిష్టిబొమ్మలు దహనం చేయడం జరిగిందిభవిష్యత్తులో ఇలాగే చేస్తే రాష్ట్రంలో ఎక్కడ తిరిగే పరిస్థితి ఉండదని హెచ్చరించారు, ఈకార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# స్పీకర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకులు కెటిఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మ దగ్ధం





**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోను మరియు రాజపేట మండల కేంద్రంలోనూ తెలంగాణ పిసిసి, డిసిసి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అసెంబ్లీలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మరియు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ మీద అనుచిత వాక్యలు చేసిన బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మాజీ మంత్రి కెటిఆర్ మరియు ఎమ్మెల్యే మాజీమంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేయటం జరిగినది.ఈ సందర్భంగా ఆలేరు కాంగ్రెసు పార్టీ నాయకులు



మాట్లాడుతూ తక్షణమే క్షమాపణలు చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్,గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మల దహనం



**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజున ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిల దిష్టి బొమ్మలను దహనం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ ఎంఎల్ఏలు కెటిఆర్, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డిలు అనుచితంగా ప్రవర్తించడం వారికి దళితులపై ఉన్న సంస్కారానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కె టి ఆర్, జగదీశ్వర్ రెడ్డిలు స్పీకర్ ప్రసాద్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దొంతర బోయిన నవ్య భాస్కర్, తాజామాజీ వార్డు మెంబర్లు కానుకుంట్ల యాదగిరి, కోరే మల్లేశం,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కూరెళ్ల అనిల్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేగాని కిరణ్, నాయకులు పాశం వెంకట్ రెడ్డి, కట్టెకోల అబ్బసాయిలు, అబ్దుల్ మజీద్, తదితరులు పాల్గొన్నారు.

# కుండే గణేష్ ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్





**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెంలోని బిజెపి మండల నాయకుడు కుండె గణేష్ తండ్రి కిష్టయ్య కొద్ది రోజుల క్రితం మృతి చెందగా ఆదివారం గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ పరామర్శించాడు. అదేవిధంగా శారాజీపేట గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షుడు శేషత్వం అమరేందర్ తల్లి శేషత్వం కౌసల్య గత కొద్ది రోజుల క్రితం మృతిచెందగా ఆదివారం శారాజీపేటలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబాలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని, అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, కౌన్సిల్ మెంబర్ భోగ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ నరేందర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన,సీనియర్ నాయకులు కల్లపు యాదగిరి,చంద్రమౌళి, భూత్ అధ్యక్షులు బైరి మహేందర్ గౌడ్, గాజుల సారయ్య, స్వామి వెంకటేష్, సుక్కరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలి

## బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యషీల్ గౌడ్



**ఆలేరు ఆర్సీ,మార్చి 16(తరంగాలు):** శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ, నిరాధార ఆరోపణలతో మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం దారుణమని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ యువ నాయకులు, జెవైజి ఫౌండేషన్ చైర్మన్ జడల యశిల్ గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రజలు, రైతులు, వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీసిన జగదీశ్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడం అంటే ప్రశ్నించే గొంతుకను నొక్కే ప్రయత్నమే అన్నారు. జగదీష్ రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభనుంచి సస్పెండ్ చేశారని, స్పీకర్ పట్ల జగదీశ్రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదని అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సస్పెన్షన్ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# కేవలం పూర్వ విద్యార్థులే కాదు కళాశాల జ్ఞాపకాల్ని గుర్తు చేసుకునే స్నేహితులం

## విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు జీవితాంతం గుర్తుండిపోతాయి

## ప్రిన్సిపాల్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ




**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** మనం కేవలం పూర్వ విద్యార్థులమే కాదు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కళాశాల స్నేహాన్ని బంధాన్ని జ్ఞాపకాలను, మధుర క్షణాలను గుర్తు చేసుకునే పూర్వ స్నేహితులమని రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాల రాష్ట్ర అధ్యక్షులు జాగృతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి అన్నారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల 2012-15 బీఎస్సీ, బీ జెడ్ సి విద్యార్థి బృందం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తరగతి గదులు, విద్యా ప్రాంగణం, క్యారిడార్ లో నవ్వులు కేరింతలు, ఆటలు, పాటలు, మధుర క్షణాలు గుర్తు చేసుకునే స్నేహితుల మని, మనం ఇక్కడ గడిపిన ప్రతిక్షణం, ప్రతిపాఠం, ప్రతి ఆట, ప్రతి స్నేహం మన జీవితాలను మలిచాయని గుర్తు చేశారు. కళాశాల అనేక జ్ఞాపకాల కేంద్ర మని, జీవిత లక్ష్యాల విద్యా కేంద్రాలని అన్నారు. పది సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆత్మీయ సమ్మేళనాని ఏర్పాటు చేసుకోవడం అంటే శుభ పరిణామం అని అన్నారు. విద్యార్థులంతా జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని, సమాజానికి, ఇంటికి తోడ్పాటు నందించాలని అన్నారు. విద్యార్థులంతా తోటి విద్యార్థులకు కష్ట సమయంలో తోడ్పాటు అందించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. జాగృతి కళాశాల అనేక మంది విద్యార్థులను ఇప్పటికీ సమాజం లోనీ అనేక రంగాల్లోకి అందించిందని తెలిపారు. నిత్యజీవితంలో కష్ట ,దుఖాలను ఎదుర్కొని ముందుకు సాగాలని అన్నారు. జాగృతి కళాశాలను విద్యార్థులంతా ముందు వరుసలో నిలబెడుతున్నారని అన్నారు. జాగృతి కళాశాల విద్యార్థి విజయ కేతనానికి నిదర్శనమని తెలిపారు. మన గురువులను గౌరవించినందుకు మన జ్ఞాపకాలను పంచుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ మధుర క్షణాలు జీవితాంతం గుర్తుండిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ రెడ్డి, అధ్యాపక బృందం నరేష్, కృష్ణయ్య, సుభాష్, నరసింహ, జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి తృతీయ వార్షికోత్సవం





**16(తరంగాలు): టేక్మాల్** మెదక్ జిల్లా టేకుమల్ మండలం తంప్లూరు గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయము మూడో వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది గ్రామంలోని ప్రతి ఇంటి నుండి జలములు తీసుకువచ్చి విశేషమైన అభిషేకం లక్ష పుష్ప బిల్వర్చన విశేషమైన పూజలు మహా నైవేద్యం హారతి మంత్రపుష్పం తీర్థ అన్న ప్రసాదాలు వేద పండితులచే ఆశీర్వచనం చేయడం జరిగింది ప్రతి సంవత్సరం దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఆలయ కమిటీ .వార్షికోత్సవం లో టేక్మల్ మండల మాజీ జెడ్పీటీసీ సరోజ మల్లేశం ,మాజీ ఎంపీపీ కొట్టి మణెమ్మ నారాయణ గార్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు . గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఏఎన్ఆర్ ఫంక్షన్ హల్లో మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన తోట్టే ఎల్లయ్య యాదవ్ (రేషన్ డీలర్)కుమారుడు తోట్టే జోష్ణ-బాలకృష్ణ యాదవ్ మరియు పెంబర్తి బిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో అమ్మనబోలు గ్రామానికి చెందిన ఎంఢ్రి రేణుక-రాజు ముదిరాజ్ కుమారుడు ఎంఢ్రి సహస్ర-మహేష్ ముదిరాజ్ వివాహా వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్ తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి .వారి వెంట ఆలేరు సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు ఉన్నారు.

# ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలో ఆదివారం రోజు అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మహాత్ముడి స్పూర్తితో దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ధన్యజీవి, మాతృభాష తెలుగు భాష పట్ల మమతానురాగాలు కలిగిన యశస్వి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకై తన ప్రాణాలను అర్పించిన తేజోమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆ మహానియుడి త్యాగాన్ని వెలకట్టలేనిదని స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పోలిశెట్టి నర్సయ్య , పట్టణ అధ్యక్షులు మూరారిశెట్టి మల్లేశం,దాచ శ్రీహరి,రావుల వెంకన్న,గందే సత్యనారాయణ, మూరారిశెట్టి నర్సయ్య, శ్రీశైలం, శంకర్,వెంకటేశ్వర్లు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులోని బస్టాండ్ సెంటర్లో బిఆర్ఎస్ నాయకుల రాస్తారోకో



**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** ఆలేరు బస్టాండ్ సెంటర్లో ఆదివారం రోజు తెలంగాణ మాజీ మంత్రి ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అక్రమ సస్పెన్షన్ నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆలేరు మండల మరియు పట్టణ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోక నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిపై అక్రమ సస్పెన్షన్ను వెనువెంటనే ఎత్తివేసి సభలోకి స్వాగతించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సస్పెన్షన్ ఎత్తివేసేదాకా ఇలాంటి పరిణామాలు తప్పవని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ నాయకులు మరియు పట్టణ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై రాస్తారోకో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క మండల పట్టణ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై చేసిన వాఖ్యలు అభ్యంతరకరమైనవి

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




**ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం రోజు విలేకరులతో మాట్లాడుతూ మాజీమంత్రి బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎలాంటి పదజాలంతో మాట్లాడినారో తెలంగాణ ప్రజలు అందరికీ తెలిసిందే. హరీష్ రావు నువ్వు జాగ్రత్తగా మాట్లాడు. నీ ఇష్టం వచ్చి నట్లుగా మాట్లాడితే బాగుండదనీ ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.

## దళితుల ఆరాధ్య దైవం శ్రీ సువర్ణ లక్ష్మి అమ్మవారి వార్షికోత్సవం



**మహబూబాబాద్ జిల్లా/మార్చి 16(తరంగాలు)** మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, తెలంగాణ ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుగుర్తి సుధాకర్, మహబూబాబాద్ సీనియర్ జర్నలిస్ట్ నేను సైతం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మహమ్మద్ సుభానీ సలీమా దంపతులు, బీసీ సంక్షేమ సంఘం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు శంతన్ రామ రాజు, బొడ్డుపల్లి రమేష్, కాంపాటి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో 6 వేల మొక్కలు

హరిత మిత్ర అవార్డు గ్రహీత.... దైద వెంకన్న.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 16 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జమండ్లపల్లిలో డిఎంహెచ్వో డాక్టర్ అంబాల అంబరీష, అమ్మ అంబాల దుర్గమ్మ సంవత్సరికం సందర్భంగా వారి జ్ఞాపకార్థంగా వారికి మొక్కలు ఇచ్చిన హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న.ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసంమే నా జీవితాన్ని అంకితం చేసి 33 సంవత్సారాలు సేవా రంగంలో ఉంటు 17 సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటుతు. నాటిన మొక్కలను బ్రతికిస్తు. అన్ని సందర్భాల్లో మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి నిత్యం మొక్కలు ఇస్తున్నానని అన్నారు. అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని ప్రతిన భుని ఈ రోజు వరకు 6 వేల మొక్కలు ఇచ్చానని చెప్పారు.నేను ఇచ్చిన మొక్కను వారి ఇంటి ఆవరణంలో మొక్కను నాటి ఆ ఫోటో పెట్టారని రాబోయే భావితరాల కోసం నేను చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ కూడ మీ వంతు ప్రోత్సాహానికి ఇస్తారని కోరుకుంటున్నాను కార్యక్రమంలో సంఘమిత్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు





-రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల
-రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
-విశాలమైన రోడ్డులతో ప్రాంతం వేగవంతంగా అభివృద్ధి
-మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 16(తరంగాలు)** ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార, చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.శనివారం మంత్రి,ఖమ్మం కాల్వొడ్డులోని మున్నేరు నదిపై నిర్మిస్తున్న తీగల వంతెన నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పరిశీలించారు.కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.కేబుల్ బ్రిడ్జి పనులు రెండు వైపులా నుంచి సమాంతరంగా చేపట్టాలని,జూన్ లోపు ఎరక్షన్ పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు.అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... .ఖమ్మం పట్టణానికి మణిహారంగా ఉండే విధంగా,హైదరాబాద్ లోని దుర్గం చెరువు వద్ద ఉన్న మోడల్ లో లాగా మన ఖమ్మం నగర ప్రధాన నది మున్నేరుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని అన్నారు.180 కోట్లతో ప్రభుత్వం ఖమ్మం నగరంలో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తుందని,బ్రిడ్జి నిర్మాణ పనులకు 141 కోట్లు,39 కోట్లు భూ సేకరణ పరిహారానికి కేటాయించడం జరిగిందని అన్నారు.24 నెలల వ్యవధిలో పనులు పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ప్రారంభంలో పనులు కొంత ఆలస్యమయ్యాయని అన్నారు.ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని,వర్షాకాలం కంటే ముందు తూర్పు భాగం పనులు పూర్తి చేసుకుంటామని,అనంతరం పడమర వైపు పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ,చిన్న,చిన్న వ్యాపారులకు అవసరమైన సహకారం ప్రభుత్వ నుంచి అందించేందుకు కలెక్టర్ అధ్యక్షతన ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.బ్రిడ్జ్ నిర్మాణంలో ఎటువంటి ఆస్తి కోల్పోయిన జీవనోపాధి కోల్పోకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోవడానికి వీలులేదని అన్నారు.కేబుల్ బ్రిడ్జ్ కు సంబంధించిన అప్రోచ్ రోడ్డు ను 6 లైన్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని అన్నారు. రహదారులు విశాలంగా ఉంటే పట్టణ ప్రజలకు,వ్యాపారస్తులకు మంచి లాభం ఉంటుందని అన్నారు.ప్రజల కోరిక మేరకు ఖమ్మం నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని అన్నారు.విశాలమైన రహదారులతో త్వరగా అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.బైపాస్ రోడ్డు,కస్బా బజార్ లో రోడ్డు విస్తరణ చేయడం వల్లే అక్కడ అభివృద్ధి సాధ్యమైందని మంత్రి గుర్తు చేశారు.ఆగస్టు 15 నాటికి ఖమ్మం మీదుగా రాజమండ్రి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తవుతుందని అన్నారు.పొన్నెకల్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డుకు జాతీయ రహదారికి అమరావతి రాజధాని రోడ్డు కనెక్ట్ చేస్తూ 120 కోట్లు మంజూరు చేసామని అన్నారు.ఖమ్మం పట్టణం ట్రాఫిక్ ఫ్రీ చేసే దిశగా రాజమండ్రి,అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం,వాటిని కనెక్ట్ చేసేందుకు కూడా పనులు మంజూరు చేసామని అన్నారు.సకాలంలో జాతీయ రహదారుల నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణ,నిర్మాణ పనులు వేగవంతంగా చేసేందుకు సహాయ,సహకారాలను కలెక్టర్ అందిస్తున్నారని,రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు,మీడియా పూర్తిగా సహకరించాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఆర్ అండ్ బి ఎస్.ఈ.హేమలత,ఈ.ఈ.యుగేందర్,ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు,ఖమ్మం అర్బన్ తహసిల్దార్ రవి కుమార్,ఆర్ అండ్ బి డిఈ చంద్ర శేఖర్,జెఈ విశ్వనాథ్,విద్యుత్ శాఖ ఏఈ క్రాంతి సిన్హా,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 3 వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 16 (తరంగాలు)** నిన్న మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధాల సంఘాల ఆధ్వర్యంలో 3 రోజుకు చేరిన నిరసన దీక్షలు ఈ సమావేశానికి ఎంఎస్పీ జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా పూలమాలవేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఉద్యోగ నియామకాలు నిలువు వేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేసేంతవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం జరుగుతూనే ఉంటుంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గల మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, జిల్లా ఇన్చార్జి గుగ్గిళ్లా. పిరయ్య మాదిగ మాట్లాడుతూ మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఓయూలో జరుగుతున్న నిరసన దీక్షలను ధ్వంసం చేసి మాదిగ విద్యార్థులను మరియు ఎమ్మార్పీఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం రానున్న రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీని మాదిగలు భూస్థాపితం చేయడానికి కంకణ బద్ధులై సిద్ధమవుతారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ, కత్తుల రేణుక మాదిగ, ఎం ఎం ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెస్ పి మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పులి సోమయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ళ నవీన్ మాదిగ, కందిపాటి భిక్షపతి మాదిగ, కొమిరే రమేష్ మాదిగ, బోడ సరోజ, పూజిత, వెన్నల, బందేలా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తన అభిమాని మొక్కల చెల్లింపు కార్యక్రమం

మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 16 (తరంగాలు)** ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికలలో ఎంపీగా పోరిక బలరాం నాయక్ అఖండ మెజార్టీతో గెలవాలని కోరుతూ గార్ల గ్రామానికి చెందిన గుగులోతు శ్రీనివాస్ నాయక్ అనే అభిమాని వేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో మొక్కుకోవడం జరిగింది. శ్రీనివాస్ మొక్కుకున్నట్టుగానే బలరాం నాయక్ భారీ మెజార్టీతో ఘన విజయం పొందిన సందర్భంగా శనివారం రోజు శ్రీనివాస్ నాయక్ తన కుటుంబ సభ్యులతో కలిసి వేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో తన మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్ పాల్గొని వెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తన అభిమాని శ్రీనివాస్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దనియాకుల రామారావు,బయ్యారం పిఎసిఎస్ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడి కార్డులు, ఇన్సూరెన్స్, డైరీలు




**-మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ లకు ఐడి కార్డులు, ఇన్సూరెన్స్ కాపీలు, డైరీ లు అందజేసిన..మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్.**

మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 16 (తరంగాలు)
మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని జిల్లా, నియోజకవర్గ, మండల కో ఆర్డినేటర్ల కు టిపిసిసి సోషల్ మీడియా చైర్మన్ మరియు కే జీ టీఎస్ చైర్మన్ మన్నె సతీష్ కుమార్ సహకారంతో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ చేతుల మీదుగా టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మహబూబాబాద్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ అంబాల శివకుమార్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్లకు ఐడి కార్డులు, ఇన్సూరెన్స్ కాపీలు, డైరీలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను పార్టీ కాపాడుకుంటదని అందులో భాగంగానే టిపిసిసి సోషల్ మీడియా చైర్మన్ మరియు టీజీ టీఎస్ చైర్మన్ మన్నె సతీష్ కుమార్ తన సొంత ఖర్చులతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సోషల్ మీడియా కో ఆర్డినేటర్లకు ఐడి కార్డులు, ఇన్సూరెన్స్ లు, డైరీలు ఇవ్వడం గొప్ప విషయమని సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఆరు గ్యారంటీలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు, నిరుద్యోగులకు ఒకే సంవత్సరంలో ఇచ్చిన 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన అంశాలతో పాటు ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు గ్రామ గ్రామాన చేరువ చేయాలని అందరిని కాపాడుకునే భాధ్యత తీసుకుంటామని అందరూ పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల పిఏసిఎస్ డైరెక్టర్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు జూలకంటి సీతారాం రెడ్డి, మహబూబాబాద్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సామ మధుసూదన్ రెడ్డి, పినపాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ దునుకు రాము, భద్రాచలం నియోజకవర్గ కో ఆర్డినేటర్ ప్రేమ్, డోర్నకల్ నియోజకవర్గ కో-కోఆర్డినేటర్ గుగులోతు నవీన్, మహబూబాబాద్ కో-కో ఆర్డినేటర్ తవిశెట్టి రాకేష్, షేక్ ఖాజా పాషా, గుగులోతు రమేష్, గుడిచుట్టు నాగేంద్ర బాబు, నాళ్ళ కిరణ్, మాలిక్ చౌహాన్ తధితరులు పాల్గొన్నారు.

# గన్నవరం లో ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతికి సమిష్టి భోజన కార్యక్రమం

**-నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్,డిఎస్పి ఏఆం.రెహమాన్ లకు ఆహ్వానం**

ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 16(తరంగాలు) ఖమ్మం : వైరా :
మాదిగ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని మాదిగ ఐక్య కార్యచరణ కమిటీ ప్రతినిధుల బృందం కలవడం జరిగింది.ఏప్రిల్ 14న జరిగే అంబేద్కర్ జయంతికి అన్నదానం సమిష్టి భోజనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే అన్నదాన కార్యక్రమానికి వస్తానని మాట ఇచ్చారు.మాదిగ ప్రజల తరఫున మాదిగ ఐక్య కార్యాచరణ కమిటీ తరఫున హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేశారు. కారుమంచి కృష్ణయ్య లెక్చలేర్ కారుమంచి తులసి రావు సహకారంతో వైరా డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ ని జిల్లా స్థాయిలో జరిగే కబడ్డీ ఆటల పోటీలకు ఆహ్వానించడం జరిగింది.డిఎస్పి ఏఆర్ రెహమాన్ కబడ్డీ క్రీడల ప్రారంభోత్సవానికి తప్పకుండా వస్తాననీ మాటిచ్చారు .ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యకార్యచరణ కమిటీ సభ్యులు కారుమంచి విజయ్,కారుమంచి ప్రశాంత్,కారుమంచి డేవిడ్ రాజ్,కారుమంచి వెంకన్న,కారుమంచి రోశయ్య, కారుమంచి చంటి, బాబురావు, బలవంతపు




కృష్ణయ్య,కారుమంచి లోకేష్, మదుపల్లి నాగేశ్వరరావు, కారుమంచి రాజు,కారుమంచి ప్రేమ కుమార్, కారుమంచి రామకృష్ణ,మాదిగ ఐక్య కార్యచరణ కమిటీ పాల్గొని శీలం వెంకట నర్సిరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎండిపోయిన ప్రతి ఎకరం వరి పంటకు 30 వేల చొప్పున నష్ట పరికరం ఇవ్వాలి.

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**

ఆలేరు ఆర్సీ, మార్చి 16(తరంగాలు):
ఎండిపోయిన ప్రతి ఎకరం వరి పంటకు 30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ (ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున యాదగిరిగుట్ట మండలంలోని గౌరాయిపల్లి గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఎండిపోయిన వరి పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చి రైతులను అప్పుల ఊబిలోనుంచి బైటకు తీసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ,పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక




వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ముందు చూపు లేకుండా యాసంగి సీజన్ ప్రారంభంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతులు నేడు నష్ట పోయారని తెలియజేశారు.మండలంలోని అనేక గ్రామాలలో పంట పొలాలు ఎండిపోయాయని తెలియజేశారు. అధికారులు యుద్ధప్రాతిపదికన మండల వ్యాప్తంగా పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి , నష్టపోయిన రైతులకు ఎకరాకు 30,000 రూపాయలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం)మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి,గ్రామ శాఖ కార్యదర్శి ఇంజ లింగం, గ్రామ శాఖ నాయకులు పసునూరి అశోక్, నేరడి భాస్కర్, వడ్లకొండ యాదగిరి , నేరడి శివ , వడ్లకొండ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నారావుపేట మార్చి 16 (తరంగాలు)
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన దేనబోయిన రమ-రమేష్ యాదవ్ దంపతుల కూతురు ప్రవళిక-రాకేష్ యాదవ్ లా వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్దేన రమేష్, తప్పేట రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్,గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీనోద్దీన్, మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నారావుపేట మార్చి 16 (తరంగాలు)
చెన్నారావుపేట మండలం జోజిపేట చెందిన వాకుడోత్ వాలమ్మ-బోజ్య దంపతుల కుమారుడు శివరంజన్-కళ్యాణి లా రిసెప్షన్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, మైనారిటీ సెల్ మండలఅధ్యక్షులుఅమీనోద్దీన్,మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# అధికలోడుతో యథేచ్ఛగా కంకర తోలకాలు

**-రోడ్డుపై జారి పడుతున్న కంకర**
**-పాదచారులకు, బైకిస్టులకు పొంచి ఉన్న ప్రమాదం**
**-టిప్పర్లను రోడ్డుపై నిలుపుదల చేసిన స్థానిక ప్రజలు**
**-పట్టించుకొని అధికారులు**



పాలేరు ఆర్సీ 16 మార్చి (తరంగాలు).
కూసుమంచి మండల కేంద్రలోని బస్టాండ్ సెంటర్ ఖమ్మం - సూర్యాపేట రహదారి రింగ్ సర్కిల్ మొదలు కొని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపం గుండా భారీ టిప్పర్లు (మాన్లు )ద్వారా పాలేరు నుండి అధిక సంఖ్యలో రోజు కంకర,డస్టు తరలి వెళ్తుంది. అయితే అలా వెళ్తున్న క్రమంలో రోడ్డుపై నిత్యం కంకర జారీ పడటమే కాకుండా, గాలికి డస్ట్ లేచి వాహన చోదకుల మీద పడడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై జారిన కంకర పై నుండి పెద్ద వాహనాలు వెళ్ళినప్పుడు టైర్ల వత్తిడికి రోడ్డు పక్కన నుంచి వెళ్లే పాదాచారులకు, పక్క వాహనదారులు చిరు వ్యాపారాల మీదికి రాళ్లు దూసుకెళ్లి గాయాలపాలవుతున్నారు. అదే విధంగా ద్విచక్ర వాహనదారులు దాని పై నుంచి వెళ్తూ జారీ పడుతున్నారు.ఆదివారం అధిక కంకర లోడ్ తో వెళ్తున్న టిప్పర్లను రోడ్డుపై స్థానికులు నిలుపుదల చేసి వాగ్వాదానికి దిగారు. దీంతో రహదారిపై ఎక్కడ వాహనాలు అక్కడ నిలిచిపోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఎలాంటి పెద్ద ప్రమాదం జరకముందే సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోని అధికలోడులతో వెళ్తున్న మానులు, టిప్పర్లపై చర్యలు తీసుకోని, రోడ్డు పై పడి ఉన్న కంకరను తొలగించి ప్రమాదాల భారీ నుండి రక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

## నాయకన్ గూడెం లో ఫిష్ క్యాంటిన్ ప్రారంభం..



**పాలేరు ఆర్సీ 16మార్చి (తరంగాలు)**
పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండలం లోని నాయకున్ గూడెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొబైల్ ఫిష్ క్యాంటీన్ ను ఆదివారం నాయకన్ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ అలింగ గోవిందరెడ్డి, మారోజు భీష్మ చారి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలు, సహాయక సంఘాల మహిళలు స్వసక్తిగా ఎదిగేందుకుగాను ఇందిరా మహిళా శక్తి పేరుతో ఆర్థిక చేయూతనందిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా కోటి మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిర మహిళ శక్తి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అందులో భాగంగానే కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ క్యాంటీన్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలను అనేక రకాలుగా అభివృద్ధి పరిచే విధంగా ప్రభుత్వ పథకాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందిర మహిళా శక్తి అనే పథకం మహిళలకు వరం లాంటిదని, ఆ పథకాన్ని మహిళా సంఘాల అందరూ సద్వినియోగం చేసుకోవాలని, మహిళలందరూ స్వసక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు..

## రాయరావుపేటలోని సర్వేనెంబర్ 178లో గుడిసెలు వేసుకున్న ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**




**మార్చి 16(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాయరావుపేటలోని సర్వేనెంబర్ 178లో గుడిసెలు వేసుకున్న ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజున సర్వేనెంబర్ 178లో సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న కార్యక్రమంలో పాల్గొని చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ సర్వే నెంబర్ లో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు పేదలకు ఇండ్ల పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారని, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఆనాడు ఇండ్లను నిర్మించుకోలేదని అన్నారు. గత రెండు, మూడేళ్ల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో పేదలు పోరాటం చేసిన ఫలితంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇట్టి ప్రభుత్వ స్థలంలో ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని అప్పటి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు ఇట్టి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తామని బోర్డు తగిలించారే తప్ప పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వలేదని గుర్తు చేశారు.
25 ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు ఇచ్చినటువంటి అప్పటి ప్రభుత్వం నుండి నేటి వరకు మూడు ప్రభుత్వాలు మారినా రాయరావుపేట పేదలకు సొంత ఇంటి కళ నెరవేరలేదన్నారు. ఈ 25 ఏళ్లలో ఒక్క కుటుంబంతో ఉన్న ఇల్లు నేడు మూడు కుటుంబాలతో ఒకే ఇల్లుగా ఉన్నదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేస్తామని చెప్పింది. అందుకు ప్రజా పాలన సందర్భంగా గ్రామ సభలు నిర్వహించింది. రాయరావుపేటలో జరిగిన గ్రామసభలో సొంత జాగా ఉన్న వాళ్ళని మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. సొంత జాగా లేని వాళ్ళు సర్వే నెంబర్ 178 లో ఈరోజు గుడిసెలు వేసుకున్నారని, గుడిసెలు వేసుకున్న వారికి ఇక్కడే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయుటకు స్థానిక తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్, ఎమ్మెల్యే, మంత్రి బాధ్యత వహించాలన్నారు. రాయరావుపేటలో ఇప్పటికే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని చిన్న తరహా పరిశ్రమలకు గత ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. కానీ ఇదే గ్రామంలో సొంత ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ, ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు మగ్గుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇట్టి ప్రభుత్వ స్థలంలో అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించకపోతే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎరుకలి ఎల్లయ్య గౌడ్, నాయకులు మెట్టు వినోద్ కుమార్, గద్దె యాదగిరి, బండ యాదగిరి, గంగదారి చంద్రయ్య, గంగదారి కృష్ణ, గద్దె శివాని, గద్దె విజయ, పోరుబోతుల అనూష, పసుపుల కలమ్మ, పోరుబోతుల పద్మ, రంగ చిత్తం కుమార్, గద్దె రాజు, పసుపుల అరుణ్, భాగ్యమ్మ, ఉపేందర్, ఉమారాణి, గాడి లక్ష్మి, కృష్ణ, బాలమణి, గంగదారి దాసు, పోరుబోతుల కృష్ణ, దొడ్డి మల్లేశ తదితరులు పాల్గొన్నారు.

## లోక్యతండా లో సంబురంగా "రంగోలి"

**ముగిసిన మూడురోజుల హెూలీ వేడుకలు..**



**పాలేరు ఆర్సీ 16మార్చి (తరంగాలు)**



ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం లోక్యతండా పంచాయతీలో రంగోలి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ పరిధిలోని లోక్యతండా, జగ్మల్ తండా, కొత్త తండాలో రెండు రోజుల పాటు హెూలి వేడుకలను జరుపుకున్న తండా వాసులు మూడవ రోజు ఆదివారం రంగోలి జరుపుకున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. తండాల్లో యువత రంగులు చల్లుకుంటూ..హెూలీ పండుగ ను ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. యువత, చిన్నారులు రహదారుల వెంట రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ, చెర్రా అంటూ కేకలు వేస్తూ అత్యంతం వైభవంగా జరుపుకున్నారు. హెూలి సంబురాలు అంబురాన్ని అంటాయి. దీంతో లోక్యతండా పంచాయతీలో ఘనంగా హెూలి వేడుకలు ముగిశాయి.. దేశ వ్యాప్తంగా ఒక్క రోజు హెూలి సంబురాలను నిర్వహిస్తే, ఈ పంచాయతీ లో మూడు రోజుల పాటు హెూలి వేడుకలను నిర్వహిస్తుండగా ఆదివారం తండాలో జరుపుకున్న రంగోలి ఉత్సవాలతో హెూలి వేడుకులకు ముగింపు పడింది..

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి డబ్బికార్ మల్లేష్

**మిర్యాలగూడ ,16మార్చి (తరంగాలు)**
ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో మనుల అరుణ ఆధ్వర్యంలో ఇంకేంటి సర్వే నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిందని అధికారంలోకి వచ్చి వాటిని విస్మరిస్తుందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు కావడం లేదని చెప్పారు. గ్రామాలలో వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి భవిష్యత్తులో ప్రజా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు కౌసల్య, లలిత, అరుణ, రావులమ్మ, లక్ష్మి, నర్సమ్మ, వీరయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు





**గోపాల్ పేట్ 16మార్చి (తరంగాలు)**
టీపీసీసీ పిలుపుమేరకు మరియు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం నిరసన కార్యక్రమాన్ని గోపాల్ పేట మండల కేంద్రంలో ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మంద సత్య శిలా రెడ్డి ఆధ్వర్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను శాసనసభలో అవమానపరిచినందుకు ఆదివారం కేటీఆర్, జగదీశ్ రెడ్డి ల దిష్టి బొమ్మ దగ్ధం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దళిత నాయకుల పట్ల మొన్న అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఏకవచంతో మాట్లాడిన సభ మర్యాదను మంటగలిపారన్నారు గతంలో లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమారి తెలంగాణ వచ్చి కెసిఆర్ ని అపాయింట్మెంట్ అడుగుతే ఇవ్వలేదు నేరెళ్ళకు వెళితే అరెస్టు చేశారు దళిత ముఖ్యమంత్రి ఇస్తానని మోసం చేశారు ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారు చట్టసభల్లో ప్రజాస్వామ్యానికి సభకు నాయకుడు ముఖ్యమంత్రి సభకు అధిపతి స్పీకర్ అటువంటి స్పీకర్ ని పట్టుకొని సభ మీ ఒక్కడిది కాదు అని మాట్లాడడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం గౌరవ స్పీకర్ మీకు మళ్ళీ అవకాశం ఇచ్చి పొరపాటు అంటుంటే అవును మీది కాదు అని మాట్లాడుతూ కనీసం నన్ను సంప్రదించలేదు చెప్పుకోవడానికి అవకాశం కూడా ఇవ్వలేదు మాట్లాడుతున్నారు ఇవన్నీ గమనిస్తున్న బిఆర్ఎస్ నాయకత్వం కూడా జగదీష్ రెడ్డి చేసింది తప్పు స్పీకర్ ని సభలో ఇలా మాట్లాడడం మంచిది కాదని చెప్పడం లేదు దానికి నిన్న ధర్నాలు చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన వాళ్ళే నిరసనలు తెలుపుతున్నారు ఇది హాస్యాస్పదం ప్రజాస్వామ్య విలువలను కాపాడడానికి కనీసం జ్ఞానం రావాలన్నారు సభలో ఏవిధంగా ఉండాలి సభ వేదిక పై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇది ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నారు ఇది ప్రజలు గమనించాలి సభకు కొన్ని సంప్రదాయాలు పద్ధతులు ఉంటాయి ఉదాహరణకు అబద్ధం అనడానికి కూడా వీలులేదు సత్యదూరం అనాలి శాసన సభలో కొన్ని అంశాలు ఉన్నప్పుడు సభ మీ ఒక్కడిదా అంటే ఆయన శాసన సభకు అధిపతి అందులోనె అర్థం ఉంది దళితుడు కాబట్టి ఆ విధంగా వ్యవహరించారని మాట్లాడుతున్నారు ఇదే బి ఆర్ఎస్ గతంలో శాసన మండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించారు భర్తరఫ్ చేశారు ప్రజాస్వామ్యంలో ఇది మర్చిపోయారా..? ఇటువంటి మాటలు వద్దు ఇటువంటి నిరసనలు బిఆర్ఎస్ కి మంచిది కాదు దళిత బిడ్డను అవమానపరిచినందుకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు మాటలు మాట్లాడాము అంటూ ఒప్పుకొని బేశరతుగా క్షమాపణ చెప్పాలి క్షమాపణ చెప్పనిచో దళిత బిడ్డలు నిన్ను వదిలిపెట్టారు తస్మాత్ జాగ్రత్త అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ చైర్మన్ కొంకి రమేష్, టౌన్ అధ్యక్షులు శివన్న,టౌన్ ఉపాధ్యక్షులు నాగశేషుయాదవ్,మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు, మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, కేతపల్లి వెంకటయ్య, మాజీ ఎంపీపీ శేఖర్, కొంకలి కృష్ణయ్య,కవేల రాములు,రవి నాయక్, ఉప్పరి యాదగిరి, గోపాల్ పేట్ మండల టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడా శిక్షణ ప్రాంగణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**గోపాల్ పేట్ 16మార్చి (తరంగాలు)**
మండల కేంద్రం నుంచి ఏదుల గ్రామానికి వెళ్లే దారిలో ఓపెన్ క్రికెట్ శిక్షణ క్రీడ మైదానాన్ని ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకుడు విశ్వక్ ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ క్రీడా మైదానంలో ప్రతి ఒక్కరు క్రికెట్ క్రీడా శిక్షణ పొందవచ్చునని యువకులు ఈ క్రీడమైన సద్వినియోగం చేసుకోవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు యువకులు ఉద్యోగ అన్వేషణతో పాటు ఇలాంటి



ఉపాధి కల్పనకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించి స్వయం ఉపాధిలో రాణిస్తే భవిష్యత్తు బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలారెడ్డి, రేవల్లి మండల అధ్యక్షులు వాడల పర్వతాలు,టౌన్ అధ్యక్షులు శివన్న, జిల్లా ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్,వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, సతీష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

## మండిపోతున్న పసిడి ధర! రానున్న కాలంలో బంగారం ధర తగ్గుతుందా? పెరుగుతుందా?



బంగారం ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. రానున్న రెండు, మూడు నెలల్లో భారీ సంఖ్యలో పెళ్లిళ్లు జరగనున్నాయి. ఈ క్రమంలో బంగారం ధరలు సామాన్యులను భయపెడుతున్నాయి. ఇంత ధర ఉంటే పెళ్లిళ్ల సమయంలో ఎలా కొనాలంటూ తలలు పట్టుకుంటున్నారు. భారతీయ సంప్రదాయంలో బంగారు ఆభరణాలకు ఉన్న ప్రాముఖ్యత గురించి తెలిసిందే. ముఖ్యంగా పెళ్లిళ్లలో వధూవరులకు బంగారు ఆభరణాలను కచ్చితంగా అలంకరిస్తారు. పెళ్లి కూతురికి అయితే ఎక్కువ మొత్తంగా బంగారు ఆభరణాలు అవసరం. కానీ, ప్రస్తుతం ఉన్న ధరలు చూస్తుంటే.. పెళ్లి పెట్టుకున్న వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. మన దేశంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.90,000కు మించిపోయింది.అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం 3,000 డాలర్లను తాకింది. ఇంత భారీగా పెరిగినా.. త్వరలోనే ధరలు తగ్గుతాయనే ఆశ ఉండేది. కానీ, ప్రస్తుతం ఏమీ చెప్పలేని పరిస్థితి నెలకొంది. ధర ఇప్పట్లో తగ్గదేమో అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పైగా పెళ్లిళ్ల సీజన్ వచ్చేసింది. రోజురోజుకూ ధర పెరగడం చూసి పెళ్లి సంబంధాలు కుదుర్చుకున్న వధూవరుల తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. ధర పెరిగి కొనేవాళ్లు కరవయ్యారని, ఆభరణాల వర్తకులు ఆందోళన చెందుతున్నారు. రెండు నెలల క్రితం వరకూ ధర ఇంకా పెరగకపోవచ్చని నిపుణులు అంచనా వేశారు. కానీ డొనాల్డ్ ట్రంప్, అమెరిక అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత టారిఫ్‌లు పెంచడంతో అభివృద్ధి చెందుతున్న దేశాల కరెన్సీలు బలహీనపడ్డాయి. కొన్ని దేశాల్లో ద్రవ్యోల్బణం పెరిగింది. దీంతో ఎంతో భద్రమైన ఆస్తిగా భావించే బంగారానికి డిమాండ్ పెరగడంతో ధర పెరిగింది. 2008లో ప్రపంచ ఆర్థిక సంక్షోభం సందర్భంగా ఔన్సు బంగారం ధర 1,000 డాలర్లకు చేరింది. నాలుగేళ్ల క్రితం కొవిడ్ ముప్పు ముంచుకొచ్చినప్పుడు 2,000 డాలర్లు పలికింది. మళ్లీ ఇప్పుడు 3,000 డాలర్లకు చేరుకుంది. ఆర్థిక సంక్షోభం ముంచుకొచ్చినప్పుడు బంగారం ధర రికార్డు స్థాయికి చేరుతున్నట్లు స్పష్టమవుతోంది. దీనికి తోడు గత కొంతకాలంగా వివిధ దేశాల్లోని కేంద్ర బ్యాంకులు బంగారాన్ని కొని నిల్వ చేస్తున్నాయి. 2022 నుంచి ఏటా 1,000 టన్నులకు పైగా బంగారాన్ని కేంద్ర బ్యాంకులే కొనుగోలు చేశాయి. ఇందులో భారత రిజర్వు బ్యాంకు ముందుంటోంది. చైనాలో రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిని అక్కడి మదుపర్లు ఇటీవల పసిడిని ఎక్కువగా కొంటున్నారు.

## భారీగా పెరిగిన భారత్ ఫారెక్స్ నిలువలు.. వెల్లడించిన ఆర్‌బీఐ డేటా..!



భారతదేశ ఫారెక్స్ నిలువలు భారీగా పెరిగాయి. గతవారం ఫారెక్స్ నిల్వలు 15.267 బిలియన్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ డేటా పేర్కొంది. దాంతో దేశం మొత్తం విదేశీ మారక ద్రవ్య నిలువలు 653.966 బిలియన్లకు చేరాయి. గత మూడేళ్లలో ఒక వారంలో అత్యధికంగా పెరగడం ఇదే తొలిసారి. దాదాపు నాలుగు నెలలుగా విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గుతూ వస్తున్నాయి. ఇటీవల 11 నెలల కనిష్ఠానికి చేరుకున్నది. ఆ తర్వాత హెచ్చుతగ్గులు నమోదయ్యాయి. గత సంవత్సరం సెప్టెంబర్ మొదటల్లో భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయి 704.89 బిలియన్ డాలర్లకు చేరాయి. అప్పటి నుంచి ఫారెక్స్ నిలువలు వరుసగా తగ్గుతూ వచ్చాయి.ప్రస్తుతం గరిష్ఠ స్థాయితో పోలిస్తే 7శాతం తక్కువగా ఉన్నాయి. రూపాయి పతనం నేపథ్యంలో రిజర్వ్ బ్యాంక్ జోక్యం వల్లే విదేశీ మారక ద్రవ్యం నిలువలు తగ్గడానికి కారణమని భావిస్తున్నారు. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి ఇప్పుడు ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరుకుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో అతిపెద్ద భాగమైన.. భారతదేశ విదేశీ కరెన్సీ ఆస్తులు 557.282 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ డేటా పేర్కొంది. ఈ డేటా ప్రకారం.. ప్రస్తుతం బంగారు నిల్వలు 74.325 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న నిలువలు దాదాపు 10 నుంచి 11 నెలల అంచనా వేసిన దిగుమతులకు సరిపోతాయని అంచనా. 2023లో భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వులకు దాదాపు 58 బిలియన్లు పెంచగా.. 2022లో 71 బిలియన్లు తగ్గాయి. 2024లో 20 బిలియన్లకుపైగా పెరిగాయి.

## షియోమీ 15 సిరీస్ ఫోన్లు

### ప్రారంభ ధర రూ.64,999

**న్యూఢిల్లీ,**

చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ షియోమీ..దేశీయ మార్కెట్లోకి సరికొత్త సిరీస్ ఫోన్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. 15 సిరీస్‌లో భాగంగా విడుదల చేయనున్న ఈ ఫోన్లు అడ్వాన్స్‌డ్ కెమెరా స్మార్ట్‌ఫోన్లతో తీర్చిదిద్దింది. వీటిలో షియోమీ 15 ధర రూ.64, 999గా నిర్ణయించిన సంస్థ.. షియోమీ 15 అల్ట్రా మాడల్ ధర రూ.1,09,999కి విక్రయిస్తున్నది. ఈ రెండు ఫోన్లు అమెజాన్‌లో వచ్చే నెల నుంచి అందుబాటులోకి రానున్నట్లు పేర్కొంది. 6.36 అంగుళాల క్రిస్టాల్‌రేస్ డైనమిక్ 1-120 అమోలెడ్ టచ్‌స్క్రీన్‌తో తయారు చేసిన ఈ ఫోన్‌లో 14



ఎంఎం నుంచి 120 ఎంఎం ఫోకల్ లెంథ్‌తో మూడు కెమెరాలు, 50 మెగాపిక్సెల్ లైకాకెమెరా, 5240 ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఫీచర్స్ ఉన్నాయి. 19 నుంచి ముందస్తు బుకింగ్‌లు ఆరంభిస్తున్నట్లు ప్రకటించింది.

### ఈ-కామర్స్ దిగ్గజాలకు షాక్

న్యూఢిల్లీ, మార్చి 15: ఈ-కామర్స్ దిగ్గజ సంస్థలకు బీఐఎస్ షాకిచ్చింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లకు చెందిన గిడ్డంగులపై దాడులు చేసి..వేలాది సంఖ్యలో ధృవీకరించబడని వినియోదారుల ఉత్పత్తులను సీజ్ చేసినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నెల 7న లక్నోలోని అమెజాన్ గిడ్డంగుల్లో తనిఖీ చేసి 215 టాయ్స్, 24 హ్యాండ్ బ్లెండర్ల ఉత్పత్తులను సీజ్ చేసింది. అలాగే ఢిల్లీలో అమెజాన్‌కు ఉన్న గిడ్డంగిలో 58 అల్యూమినియం రేకులు, 34 మెటాలిక్స్ వాటర్‌బాటిళ్లు, 25 ఆటబొమ్మలు, 20 హ్యాండ్ బ్లెండర్లు, 7 పీవీసీ కేబుల్స్, 2 ఫుడ్ మిక్సర్లు, 1 స్పీకర్లు సీల్ చేసింది. వీటికి సంబంధించి ఎలాంటి కాగితాలు లేవని బీఐఎస్ గుర్తించింది. అలాగే ఫ్లిప్‌కార్ట్ గిడ్డంగిలో 534 స్టెయిన్‌లెస్ స్టీల్ వాక్యూమ్, 134 ఆటబొమ్మలు, 41 స్పీకర్లు సీల్ చేసినట్లు బీఐఎస్ వర్గాలు వెల్లడించాయి.

## బీసీసీఐ కొత్త రూల్స్‌పై విరాట్ కోహ్లీ గుర్రు..!



బీసీసీఐ తీసుకొచ్చిన కొత్త రూల్స్‌పై టీమిండియా సీనియర్ ప్లేయర్ విరాట్ కోహ్లీ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్ ఓటమి.. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో ఘోర పరాజయం నేపథ్యంలో బీసీసీఐ కొత్తగా మార్గదర్శకాలు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. విదేశీ టూర్ల సమయంలో 45 రోజుల పర్యటన సమయంలో.. అందులో కేవలం రెండువారాలు మాత్రమే ఆటగాళ్ల కుటుంబాలకు అనుమతి ఇవ్వడంపై విరాట్ స్పందించాడు. ఇటీవల చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొన్న విరాట్ కోహ్లీ.. ఐపీఎల్-2025 సీజన్ కోసం రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుతో చేరాడు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విరాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఫ్యామిలీ ప్రెజెన్స్ రూల్‌పై మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందించాడు. కుటుంబంతో సమయం గడపడం ఆటగాళ్లకు చాలా ముఖ్యమని.. దీన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని కోరాడు. దాంతో కష్ట సమయాల్లో ప్లేయర్ల మానసిక స్థితిపై సానుకూల ప్రభావం ఉంటుందని.. ఈ విషయం చాలామందికి తెలియదని.. దీని గురించి కొందరికి వివరించడం కష్టమంటూ బీసీసీఐ రూల్‌పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. దీని గురించి తెలియని వ్యక్తులు కూడా క్రికెటర్ల కుటుంబాలను దూరంగా ఉంచాల్సిన అవసరం ఉందని చెబుతుంటారంటూ అసహనం వ్యక్తం చేశాడు. 'మీరు మీ కుటుంబాన్ని ఎప్పుడూ వెంటే ఉంచుకోవాలని అనుకుంటున్నారా? అని ఏ ఆటగాడినైనా అడిగితే.. అవును అనే సమాధానం వస్తుంది' అని విరాట్ పేర్కొన్నారు. ఎందుకంటే తాను ఒంటరిగా గదిలో కూర్చొని విచారంగా ఉండాలనుకోనని స్పష్టం చేశాడు. తాను సాధారణంగా జీవించాలనుకుంటున్నానని చెప్పాడు. ఆట అనేది ఓ బాధ్యత అని.. వందశాతం దాన్ని పూర్తి చేశానే వ్యక్తిగత జీవితం గురించి ఆలోచిస్తామని చెప్పాడు. తాను బయటకు వెళ్లినా ఫ్యామిలీతో గడిపే సమయాన్ని.. అవకాశాన్ని వదులుకోనని విరాట్ చెప్పుకొచ్చారు. ఇటీవల చాంపియన్స్ ట్రోఫీ సమయంలో విరాట్ కోహ్లీ భార్య అనుష్క శర్మ సైతం గ్యాలరీలో నుంచి జట్టును ఉత్సాహపరుస్తూ కనిపించింది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను ఓడించిన తర్వాత.. అనుష్కతో కలిసి విరాట్ సంబురాలు చేసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అలాగే, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భార్య రితిక సైతం మైదానంలో కనిపించిన విషయం తెలిసిందే.

## కేకేఆర్ నుంచి డేంజరస్ బౌలర్ ఔట్.. రూ. 75 లక్షలకు ఎవరిని చేర్చుకుందంటే?



ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు , డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ నష్టాన్ని చవిచూసింది. ఫాస్ట్ బౌలర్ ఉమ్రాన్ మాలిక్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. గాయం కారణంగా అతను మొత్తం సీజన్ ఆడలేడు. అయితే, ఐపీఎల్ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో అతని గాయం వివరాలు ఇవ్వలేదు. కేకేఆర్ ఎడమచేతి వాటం పేసర్ చేతన్ సకారియాను జట్టులోకి తీసుకుంది. ఆయనతో 75 లక్షల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. సకారియా భారతదేశం తరపున ఒక వన్డే, రెండు టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అతను ఐపీఎల్‌లో 19 మ్యాచ్‌లు ఆడి 20 వికెట్లు పడగొట్టాడు.పీఎల్ 2025 మెగా వేలంలో జమ్మూ కాశ్మీర్‌కు చెందిన ఉమ్రాన్‌ను కేకేఆర్ రూ. 75 లక్షల బేస్ ధరకు కొనుగోలు చేసింది. ఈ ఆటగాడు గత సీజన్ వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో భాగంగా ఉన్నాడు. కానీ, గాయాలు, ఫామ్ లేకపోవడం వల్ల, అతన్ని విడుదల చేశారు. ఐపీఎల్ 2024లో ఉమ్రాన్ ఒకే ఒక్క మ్యాచ్ ఆడాడుఉమ్రాన్ 2021 నుంచి హైదరాబాద్‌లో భాగంగా ఉన్నాడు. ఇప్పటివరకు అతను ఐపీఎల్‌లో మొత్తం 26 మ్యాచ్‌లు ఆడాడు. 9.39 ఎకానమీతో 29 వికెట్లు పడగొట్టాడు. తన తొలి సీజన్‌లోనే ఉమ్రాన్ 150 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో వార్తల్లో నిలిచాడు. 2022లో, అతను 14 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు పడగొట్టి సంచలనం సృష్టించాడు. కానీ, ఆ తరువాత గాయాలు అతని కెరీర్‌ను మసకబారేలా చేశాయి. అతను భారతదేశం తరపున 10 వన్డేలు, ఎనిమిది టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అతని ఖాతాలో మొత్తం 24 వికెట్లు ఉన్నాయి.


# స్పోర్ట్స్

## హెూలీ వేడుకల్లో ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ కూతురు..!

### మరోసారి టీమిండియా క్రికెటర్‌ను టార్గెట్ చేసిన మతగురువు..!



టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ కూతురు హెూలీ వేడుకల్లో పాల్గొనగా.. ఆల్ ఇండియా ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా షాబుద్దీన్ రజ్వీ అభ్యంతరం వ్యక్తం చేశాడు. అది చట్టవిరుద్ధమని.. షరియత్‌కు వ్యతిరేకమని పేర్కొన్నారు. అమ్మాయి అవగాహన లేకుండా హెూలీ ఆడితే అది నేరం కాదని.. అవగాహన ఉండి హెూలీ ఆడితే షరియత్‌కు వ్యతిరేకమన్నారు. రంజాన్ సందర్భంగా షమీ ఉపవాసం ఉండక మొదట పాపం చేశాడని.. ఇప్పుడు అతని కూతురు హెూలీ ఆడుతోందని.. ఇస్లాం సూత్రాలు పాటించాలని తాను షమీకి గతంలో సూచనలు చేశానని రజ్వీ పేర్కొన్నారు.అయినా.. షమీ కూతురు హెూలీ ఆడుతున్న వీడియో బయటకు వచ్చిందని చెప్పాడు. షరియాలో లేని పనులు పిల్లలతో చేయనివ్వొద్దని షమీ, అతని కుటుంబానికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. హెూలీ హిందువులకు పెద్ద పండగా అని.. ముస్లింలు జరుపుకోవద్దని.. షరియా తెలిసిన తర్వాత ఎవరైనా హెూలీ జరుపుకుంటే అది పాపమన్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించిన భారత జట్టుకు ఆయన అభినందనలు తెలిపారు. కెప్టెన్, ఇతర ప్లేయర్, మహ్మద్ షమీకి హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో షమీ ఉండకపోవడం పాపం చేశాడని.. షరియత్‌ను అగౌరవపరచొద్దని కుటుంబ సభ్యులను కోరినట్లు రజ్వీ షమీకి సూచించారు. ఈ నెల 6న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో షమీ కూల్‌డ్రింక్ తాగుతూ కనిపించిన విషయం తెలిసిందే. షరియత్ దృష్టిలో అతను నేరస్థుడని రజ్వీ విమర్శించారు. షమీ అలా చేసి ఉండకూడదని.. షరియత్ నియమాలను పాటించడం ముస్లింల అందరి బాధ్యత అని రజ్వీ అన్నారు. ఇస్లాంలో ఉపవాసం తప్పనిసరని.. ఒక వ్యక్తి ఉద్దేశపూర్వకంగా ఉపవాసం ఉండకపోతే ఇస్లామిక్ చట్టం ప్రకారం అతన్ని పాపిగా పరిగస్తారని.. క్రికెట్ ఆడడం తప్పు కాదని.. కానీ, మతపరమైన బాధ్యతలను నెరవేర్చాలని.. షరియత్ నియమాలను పాటించాలని సూచించారు.




# పుష్ప 3' వచ్చేది అప్పుడే..


## క్లారిటీ ఇచ్చిన మైత్రీ మూవీ మేకర్స్

అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప 2 ది రూల్' . సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయికగా నటించింది. గతేడాది డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన విషయం తెలిసిందే. దాదాపు రూ.1800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ప్రభాస్ బాహుబలి 2 పేరు మీద ఉన్న అత్యధిక వసుళ్ల రికార్డును అధిగమించింది. అయితే ఈ సినిమా చివరిలో పార్ట్ 3 ఉండబోతుందంటూ చిత్రబృందం హింట్ ఇచ్చి వదిలేసింది.పుష్ప 3 ది ర్యాంపేజ్ అంటూ 3వ భాగం రాబోతుండగా.. అసలు ఈ ప్రాజెక్ట్ ఉంటుందా అనే డౌట్ అటు అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌కు కూడా కలిగింది. అయితే 3వ భాగం ఉందని తాజాగా తెలిపాడు ఈ చిత్ర నిర్మాత మైత్రీ మూవీ మేకర్స్ అధినేత రవిశంకర్. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. నితిన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ విజయవాడలోని దుర్గమ్మను దర్శించుకుంది. అనంతరం చిత్రనిర్మాత ప్రెస్‌మీట్‌తో మాట్లాడుతూ.. రిపోర్టర్స్ పుష్ప 3 ప్రస్తావన తీసుకురాగా.. పుష్ప 3పై రవిశంకర్ స్పందిస్తూ.. పుష్ప 3 ర్యాంపేజ్ ఉందని.. వచ్చే ఏడాది షూటింగ్ ప్రారంభించి.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు రవిశంకర్ వెల్లడించాడు.

# నాకు పెళ్లి అంటూ వస్తున్న వార్తలను దయచేసి నమ్మవద్దు



తన పెళ్ళి గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని దయచేసి నమ్మవద్దు అంటూ హీరోయిన్ నిధి అగర్వాల్ విజ్ఞప్తి చేశారు. తెలుగు, తమిళ చిత్రాలతో బిజీ హీరోయిన్‌గా మారిన నిధిపై రీసెంట్‌గా పెళ్లి వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. ఈ వార్తలను ఆమె ఖండించింది. ప్రస్తుతం టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఆమె.. రవి మోహన్ నటించిన 'భూమి' అనే చిత్రం ద్వారా కోలీవుడ్‌లో అడుగుపెట్టారు. ఆ తర్వాత శింబుతో 'ఈశ్వరన్', ఉదయనిధితో 'కళగ తలైవన్' సినిమాల్లో నటించారు. ఆ తర్వాత ఒక్క తమిళ చిత్రంలోనూ నటించలేదు. నిధి అగర్వాల్ తమిళ్‌లో సినిమాకు సంతకం చేసి మూడేళ్ళు అయింది. దీనికి కారణం లేకపోలేదుతెలుగులో పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందుతున్న 'హరిహర వీరమల్లు', రెబల్ స్టార్ ప్రభాస్ 'రాజాసాబ్' పాన్ ఇండియా మూవీల్లో నటిస్తున్నారు. ఈ రెండు మూవీలు ఈ యేడాది ప్రేక్షకుల ముందుకురానున్నాయి. 'హరిహర వీరమల్లు' మూవీలో నటించేందుకు ఒప్పందంపై సంతకాలు చేసే ముందు.. ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యేంత వరకు మరో సినిమాలో నటించకూడదన్న షరతుకు అంగీకరించారు. ఫలితంగా నిధి అగర్వాల్ మూడేళ్ళుగా మరో కొత్త చిత్రంలో నటించలేని పరిస్థితి నెలకొంది.అదే సమయంలో నిధి అగర్వాల్ పెళ్ళి చేసుకోబోతున్నారంటూ ప్రచారం సాగుతోంది. దీన్ని ఆమె తోసిపుచ్చారు. ఇలాంటి ప్రచారాన్ని దయచేసి నమ్మవద్దని పేర్కొన్నారు. ప్రస్తుతం తన ధ్యాసంతా నటిగా సరికొత్త పాత్రలు చేసేపైనే ఉందని, కావాలని కొందరు పెళ్లి అంటూ వార్తలు పుట్టిస్తున్నారని ఆమె చెప్పుకొచ్చారు. త్వరలోనే తన నూతన ప్రాజెక్ట్‌ల ప్రకటన వస్తుందని తెలిపారు.



# ఏంటీ.. అనుష్క- క్రిష్ ఘాటి విడుదల వాయిదా పడనుందా..?

టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా స్థాయి స్టార్ డమ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది బెంగళూరు భామ అనుష్కా శెట్టి . ఈ బ్యూటీ కాంపౌండ్ నుంచి వస్తోన్న పాన్ ఇండియా చిత్రం ఘాటి ( Ghaati ). తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.ఈ మూవీని ఏప్రిల్ 18న విడుదల చేయనున్నట్టు యూవీ క్రియేషన్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకో నెల రోజుల సమయమే ఉంది. అయితే రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో టీజర్ రిలీజ్ మినహా ఇప్పటివరకు ఎలాంటి ప్రమోషనల్ యాక్టివిటీస్ లేకపోవడంతో.. విడుదల అనుకున్న సమయానికి ఉంటుందా..? అనే దానిపై డైలమా నెలకొన్నది. ఈ చిత్రం విడుదల వాయిదా పడుతుందంటూ తాజాగా ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. అయితే ప్రస్తుతానికి ఇది కేవలం గాసిప్‌గా మాత్రమే ఇండస్ట్రీ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. మరి మేకర్స్ రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి నేరస్థురాలిగా మారిన ఓ బాధితురాలు ప్రతీకారాన్ని ఎలా తీర్చుకుందనే నేపథ్యంలో ఘాటి ఉండనుందని నెట్టింట జోరుగా టాక్ నడుస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన జనాలంతా కొండ ప్రాంతం మధ్యలోని దారి వెంట మూటలు మోసుకొని వెళ్తున్న లుక్‌తోపాటు గ్లింప్స్ సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఘాటి చిత్రాన్ని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో పోస్ట్ థియాట్రికల్ రిలీజ్ కానుంది.



# భారీ ధరకు అమ్ముడుపోయిన నాని 'హిట్ 3' ఓటీటీ రైట్స్

అగ్ర కథానాయకుడు నాని సినిమా సినిమాకి తన మార్కెట్‌ను పెంచుకుంటూ పోతున్నాడు. హాయ్ నాన్న, సరిపోదా శనివారం సినిమాలతో హిట్లు అందుకున్న నాని రీసెంట్‌గా కోర్ట్ సినిమాతో మరో హిట్‌ని ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ఓటీటీ రైట్స్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ ఏకంగా రూ.54 కోట్లకు దక్కించుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు వైరల్‌గా మారాయి. సినిమా సినిమాకు నాని డిమాండ్ పెరుగుతుండడంతో ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రీసెంట్‌గా కోర్ట్ హిట్టవ్వడం, ఇప్పుడు ఓటీటీ డీల్ చూస్తుంటే నాని పట్టిందల్లా బంగారమవుతుందని టాక్ వినిపిస్తుంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com